నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 24 జులై 2024


ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఆశలు చిగురిస్తున్నాయి.. గత ఐదేళ్ల ప్రభుత్వంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో బీటలు వారిన భూములు, వలసలు వెళ్లిన గ్రామాలు తప్ప ఎలాంటి అభివృద్ధి కనిపించలేదు.. తాజాగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకున్న చొరవతో ప్రకాశానికి ప్రాణం పోసినట్టయ్యింది.. కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని ప్రకటించడంతో జిల్లాలో గత టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన దొనకొండ ఇండ్రస్టియల్ కారిడార్, కనిగిరి నిమ్జ్, రామాయపట్నం పోర్టుకు మహర్దశ పట్టింది.



# ప్రత్యేక ప్యాకేజీతో.. జిల్లాకు ప్రాణం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఎంతో మంది నాయకులు, ప్రభుత్వాలు చెప్పిన జిల్లా వెనుక బడిన జిల్లా అభివృద్ధి మాత్రం నామమాత్రంగానే జరిగింది. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి లేకపోవడంతో జిల్లాకు చెందిన అనేక మంది హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాలకు వలసలుగా తరలివెళ్లిపోయారు. 2014 రాష్ట్ర విభజన సమయంలో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చుతారని భావించినా ఆ అవకాశం కూడా దక్కలేదు. అయితే 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన భూమి లభ్యత అధికంగా ఉండటంతో ఇండ్రస్టియల్ కారిడర్‌గా ప్రకాశం జిల్లాను మార్చాలని నాడు దొనకొండ ఇండ్రస్టియల్ కారిడర్‌గాను, కనిగిరి నిమ్జ్, రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో జిల్లా దశ మారుతుందని భావించి డిపిఆర్‌లు తయారు చేయించారు. కానీ నాడు

మిగతా 3లో

ప్రత్యేక ప్యాకేజీ జాబితాలోకి ప్రకాశం జిల్లా

ప్రకటించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

జిల్లాకు పారిశ్రామికంగా మహర్దశ

ఊపందుకోనున్న దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్

గాడిన పడనున్న కనిగిరి నిమ్జ్

రామాయపట్నం పోర్టుకు మేలు

వలసల నివారణకు దోహదమంటున్న జిల్లా వాసులు







జిల్లా నేతల హర్షాతిరేకాలు

# మత్తు పదార్థాలు రవాణా, విక్రయంపై ఉక్కుపాదం

**చట్టవ్యతిరేక, అసాంఘిక అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎవరైనా చట్టవ్యతిరేక, అసాంఘిక, అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచారం, అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నగర శివారుల్లో ఉండే ఫామ్ హౌజ్‌లు, గెస్ట్ హౌస్‌లు, రిసార్ట్స్, లాడ్జిలు, హెూటల్స్, రిక్రియేషన్ క్లబ్‌ల్లో నిబంధనలకు విరుద్ధంగా క్రాస్ మసాజ్, వ్యభిచారం, పేకాట, గ్యాంబ్లింగ్ వంటి చట్టవ్యతిరేక,



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లాలో గంజాయి రవాణా చేసేవారు, రిసీవ్ చేసుకునే వారితో పాటు లోకల్ పెడ్లర్స్ వారికీ లింకై

మిగతా 3లో

# దర్శిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- దొనకొండలో విమానాశ్రయ ప్రాంతం పరిశీలన
- బూదవాడ గ్రామాల వద్ద దెబ్బతిన్న రోడ్డుకు అంచనాలు
- గణేశ్వరపురంలో మెడికల్ క్యాంపు సందర్శన
- దర్శి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి
- దర్శి పంపు హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్ అన్సారియా



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా దర్శి నియోజకర్గంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. సంబంధిత అధికార సిబ్బందితో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఒంగోలు టు కర్నూలు రహదారిలోని చీమకుర్తి మండలం, తాటిచెట్లపాలెం, బూదవాడ గ్రామాల వద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. రూ.1.70 కోట్లతో రోడ్డు మరమ్మతు పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, లో లెవెల్‌లో రోడ్డు వున్నందున సుమారు రెండు అడుగుల మేర లెవలింగ్ చేసి రోడ్డు మరమ్మతులు చేపట్టాల్సి వుందని ఎస్ఈ దేవానందం వివరించారు. జిల్లా ప్రధాన రహదారుల్లో ఒకటైన ఈ రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్ దేవానందం, ఈఈ గోపి నాయక, డిఈ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం సందర్శన

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా వైద్య సిబ్బందిని ఆదేశించారు. దర్శి మండలం గణేశ్వరపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలను పరిశీలించారు. మెడికల్ క్యాంపులో ప్రజలకు నిర్వహించిన వైద్య పరీక్షలు గురించి, వైద్యులు డాక్టర్ వెంకట శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్, ఏఎన్ఎంలతో మాట్లాడుతూ గ్రామాల్లో ఫీవర్ సర్వే చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట

మిగతా 3లో

# ముగ్గురిని బలిగొన్న కరెంటు తీగ

కనిగిరి, మేజర్‌న్యూస్: ద్విచక్రవాహనంపై వెళుతున్న ముగ్గురు స్నేహితులను కరెంటు తీగ కాటేసింది. వాళ్లు వెళ్తున్న మార్గంలో కిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగ చూసుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా ద్విచక్రవాహనంతో పాటు శరీరాలు కూడా కొంతమేర కాలి బూడిదయ్యాయి. వివరాల్లోకి వెళితే... కనిగిరి పట్టణంలో నివాసం ఉంటున్న కాశిరెడ్డి కాలనీకి చెందిన కామినేని బాలాజీ (17) గార్లపేట రోడ్డులోని దొంతులమ్మ వీధికి చెందిన వీరమాసు గౌతమ్ కుమార్ (16) ఇందిరా కాలనీకి చెందిన నజీర్ (16) ముగ్గురు స్నేహితులు. బాలాజీ లారీ క్లీనర్‌గా పని చేస్తుండగా గౌతమ్ కుమార్, నజీర్‌లు స్థానిక ఎంఎస్ఎం జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. స్నేహితులు కావడంతో ముగ్గురు కలిసి (స్కూటీ) ద్విచక్ర వాహనంపై పునుగోడు సమీపంలోని రిజర్వాయర్ వద్దకు వెళుతుండగా మార్గమధ్యంలో వేలాడుతున్న విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్టీ కాలనీ వాసులు పోలీసు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృత దేహాలను

మిగతా 3లో



కిందకు వేలాడి ఉన్న విద్యుత్తు తీగ

బైక్‌పై వెళ్తుండగా ఘటన, ముగ్గురు దుర్మరణం

ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి

## వరి విత్తనాలు పంపిణీ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అన్ని రంగాల కంటే వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేసి రైతు ఆర్థికంగా ఎదగాలని సంకల్ప నతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారని ఈ సందర్భంగా రైతులకు సకాలంలో సాగునీరు విడుదల చేసి వరి విత్తనాలు అందించటం జరిగిందని ఎంపీటీసీ మోకా రాజేష్ కన్నా తెలిపారు. మండలంలోని అడవుల దీవి గ్రామంలో రైతు సేవ కేంద్రం లో మంగళవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎం టి యు 1061 వరి విత్తనాలను స్థానిక టిడిపి నాయకులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు ఈరోజు కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వి నియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అలీ, టిడిపి సీనియర్ నాయకులు యేమి నేని నాగలక్ష్మి, కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్, బడుగు వాసు, ఆలపాటి శ్రీను, మేకా కొండలరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టుతో కదిలిన పంచాయతీ సిబ్బంది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గోవాడ చెరుకుపల్లి రహదారి పక్కన వ్యర్థాలతో వాసన విరజిల్లుతూ పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారింది. మంగళవారం ఈ విషయాన్ని యువకుడు వాకా సాయి కృష్ణ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా పంచాయతీ కార్యదర్శి మురళి వెంటనే స్పందించి జెసిబి సహాయంతో వ్యర్థాల ను తొలగించి బీసింగ్ చల్లారు. ఈ ప్రాంతంలో వ్యర్థాలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతా యని పంచా యతీ వారు బోర్డులు పెట్టారు. సోషల్ మీడి యాలో పోస్ట్ చేసిన యువకుడు ను గ్రామ ప్రజలు మెచ్చుకుం టున్నారు.

## ఆంగ్లేయులకు సింహ స్వప్నం ఆజాద్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్. భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడు ఆయన. లాలా లజపతిరాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు ఆజాద్. ఆయన త్యాగం నిరుపమానమైనది. ఆయన రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేనిది. ఆంగ్లేయుల చేతికి చిక్కకూడదనే ఆలోచనతో, చివరకు బ్రిటిష్ పోలీసులు చుట్టుముట్టగా తనను తాను పిస్తోల్ తో కాల్చుకొని, అమరుడయ్యారు. ఆజాద్. నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలి.చంద్రశేఖర్ ఆజాద్ 118 వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి (2) దేవరకొండ ప్రసాదరావు, ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, న్యాయవాదులు జమ్మూద్ భాష, తమలపాకుల భాస్కర్ రావు, ముత్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ భవనం ఏర్పాటుకు స్థలాలు పరిశీలన

బాపట్ల, మేజర్‌న్యూస్: సమీకృత కలెక్టరేట్ భవనానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు.బాపట్ల జిల్లా కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాలను మంగళ వారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ కొన సాగుతున్న ప్రాంతం 57.17 ఎకరాల విస్తీర్ణంలో ఉందని కలెక్టర్ కు అధికారులు వివరిం చారు. కలెక్టరే ట్ పరిధి లోని భూమికి సంబందించిన దస్త్రాలు, మ్యాప్ లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవ నం 57 ఏకరాలలో విస్తరించి ఉండటంతో ఆ భూ మి సరిహద్దులలో ఆయన పర్యటించారు. తదుపరి ప్యా డిసన్ పేటలో ఖాళీగా ఉన్న 54.16 ఎకరాల ప్రభు త్వ భూమి ని ఆయన పరిశీలించారు. అనంతరం మూ లపాలెం లోని వైద్య కళాశాల భవనం వద్ద ఉన్న భూమి ని పరిశీలించారు. కర్లపాలెం సత్యవతి పేటలోని తాటి తోపు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ రవీందర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, తదితరులు ఉన్నారు.



## చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ ల జయంతి వేడుక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చంద్రశేఖర్ ఆజాద్ బాలగంగాధర్ తిలక్ ల జయంతి వేడుకలు మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు రామకోటేశ్వరరావు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చంద్రశేఖర్ ఆజాద్ చిన్న వయసులోనే ప్రాణాలను అర్పించారు నాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ స్థాపించి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, శివ వర్మ,జతిందాస్ ఇతర మిత్రులతో కలిసి విద్యార్థుల్లోనూ యువకుల్లోనూ స్వాతంత్రం ఎందుకు కావాలి అని ప్రచారం చేసి ప్రజలలో ఉత్తేజం నింపి దేశ స్వాతంత్ర కాంక్షను రగిలించేవారు బాలగంగాధర్ తిలక్ కూడా దేశ స్వాతంత్రం కోసం ఆనాడు ప్రజలందరినీ ఐక్యం చేయడానికి వివిధ పద్ధతుల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వరాజ్యం నాజన్మ హక్కు అనే నినాదాన్ని ఇచ్చి మన దేశాన్ని మనమే పరిపాలించుకుందామని హోమ్ రూల్ ఉద్యమాన్ని ప్రారంభించాడు వీరిద్దరూ మన దేశ స్వాతంత్రం కోసం వారి జీవితాల్ని త్యాగం చేసిన మహోన్నత వీరులు వారిని విద్యార్థులు యువకులు ఆదర్శంగా ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సి ఆర్ పి కృష్ణారావు,పాఠశాల ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలను కాపాడిన యువ న్యాయవాది



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ గ్రామమైన అరవపల్లి కి చెందిన ఓ నిండు గర్భిణీకి అత్యవసరంగా రక్తం అవసరం అవటంతో రేపల్లె బ్లడ్ బ్యాంకులో సమయానికి రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి సంబంధికులు మేము సైతం అనే సంస్థను సంప్రదించడంతో ఆ సంస్థ ప్రతినిధులు ఫోన్ చేసిన వెంటనే నేను ఇస్తాను అని చెప్పి వెంటనే రక్తదానం చేసినటువంటి ప్రముఖ యువ న్యాయవాది సీనియర్ రిపోర్టర్ ఆళ్ళ సూరి బాబు కి మేముసైతం సభ్యులు స్ఫూర్తిదయాకమైన అభినందనలు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేసన వెంకట గోపాలరావు తోటి న్యాయవాదులు సూరి బాబు ని అభినందించారు ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నిండు గర్భిణీకి నా వంతుగా రక్తదానం చేయటం నాకు వచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని, నేను ఇప్పటికీ 8సార్లు రక్తదానం చేశానని ఇదంతా మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితోనే సాధ్యమైందని ప్రతి ఒక్కరూ మన వంతు బాధ్యతగా రక్తదానం చేసి ప్రత్యక్షంగాను పరోక్షంగాను వేరొకరి ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు.

## ఇసుకపల్లి సివిల్ సప్లై గోడౌను తనిఖీ చేసిన జేసీ



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పరిధిలోని 15వ వార్డులో గల సివిల్ సప్లై గోడౌన్ ను బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు మంగళవారం ఆగస్వికంగాతనిఖీలు నిర్వహించి పలు నిర్దేశాలు చేసారు. రికార్డులను ,స్టాక్ ను వెరిఫికేషన్ చేసి సంబంధిత సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ లో ఉన్న స్టాకు రిజిస్టర్ లో ఉన్న స్టాక్ ను జేసీ. పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. జెసి వెంట రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి హే లా షారోన్, మండల తాసిల్దార్ రవీంద్రబాబు, సివిల్ సప్లై అధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను అవమానించిన ఐఏఎస్ అధికారి క్షమాపణ చెప్పాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దివ్యాంగులను అవమానించిన ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ దివ్యాంగులకు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని బాపట్ల జిల్లా దివ్యాంగుల జన సైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదిశేషు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే గౌరవం ఉంది అంటూనే దివ్యాంగుల సమాజం అంటే హేళనగా ట్విట్టర్లో పొందుపరిచిన ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ పంపిన సందేశం దివ్యాంగుల సమాజాన్ని కించపరిచేలా ఉందని, ఆల్ ఇండియా సర్వీసులలో దివ్యాంగుల కోటపై ట్విట్టర్లో పోస్ట్ పెట్టారని దివ్యాంగులకు గౌరవం ఇవ్వాల్సిందే అంటూ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్సి పోస్టులకు రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నించారని దివ్యాంగులకు ఎయిర్ లైన్స్ సంస్థ పైలట్ గా ఉద్యోగం ఇస్తుందా? దివ్యాంగుడైన డాక్టర్ ను మీరు విశ్వసిస్తారా, ఆల్ ఇండియా సర్వీస్ ఉద్యోగాలు ఎక్కువగా ఫీల్డ్ లో ఉండాల్సి ఉంటుందని, ఎక్కువ గంటలు పనిచేయాల్సిన అవసరం ఉంటుందని, ప్రజల సమస్యలను వినాల్సి ఉంటుందని ఆల్ ఇండియా సర్వీస్ ఉద్యోగాలకు ఫిట్ నెస్ ముఖ్యమని తన ట్విట్టర్ ఖాతాలో పొందుపరిచారని తెలిపారు. ఆమె వెంటనే దివ్యాంగుల సమాజానికి బహిరంగ క్షమాపణ చెబుతూ లేఖ విడుదల చేయాలని లేని పక్షంలో దివ్యాంగుల 2016 హక్కుల చట్టం సెక్షన్ 92 ప్రకారం శిక్షించాలని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దివ్యాంగుల తో కలసి హైదరాబాదులోనే జైపాల్ రెడ్డి గారి సమాధి దగ్గర ధర్నా నిర్వహిస్తామని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## భజన గురువు జొన్నలగడ్డ వెంకట్రామయ్య మృతి



రేపల్లె, మేజర్ న్యూస్: సమరసత సేవా ఫౌం డేషన్ రేపల్లె మం డల భజన ప్రముఖ్ అనేక భజన సమాజం నేర్పి భజన గు రువుగా నాటక కళా కారుడుగా బ్రహ్మంగారి ,నాటకంలో సిద్దయ్య ,హరిచంద్ర ,నాటకంలో నక్షత్రకుడు, అర్జునుడు, ఆంజనేయు డు, అనేక పాత్రలు పోషించి జొన్నల గడ్డ వెంకట్రామయ్య(68) మంగళ వారం ఉదయం వారి స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. వీరి మృతికి సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు పేరం కోటేశ్వరరావు, జంజనం హేమశంకరరావు, శొంఠి బాబూరావు, పడమట వెంకటేశ్వరరావు, నంబూరి వేణు, గుంటి సాంబశివరావు, గూడవల్లి కుటుంబరావు, తదితరులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా మురాల వాసుదేవ్ గౌడ్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇం డియాలో బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా నియోజక వర్గంలోని కొల్లూరు గ్రామానికి చెందిన మురాల వాసుదేవ్ గౌడ్ మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం మరియు రాష్ట్ర అధ్యక్షు డు సొంటి నాగరాజు నాయకత్వంలో వేమూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా ఉన్న మురాల వాసుదేవ్ గౌడ్ కు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రటరీగా పదవిని చేపట్టారు.ఈ సందర్భంగా వాసుదేవ్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి వేమూరు నియోజ కవర్గంలో బీసీలకు ఎటువంటి అన్యా యం జరిగినా ఒక బీసీ నాయ కుడిగా బీసీలకు న్యాయం జరగాలని పనిచేస్తూ ఉన్నానన్నారు. అదేవిధంగా తన సేవలను గుర్తించి హెచ్ ఆర్ సి ఐ లో జిల్లా కార్యదర్శిగా పదవి ఇచ్చి నందుకు జిల్లా స్థాయిలో తనకు గుర్తిం పు తీసుకొచ్చి నందుకు కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి కృతజ్ఞత లు తెలి యజేస్తూ తనకు ఇచ్చి నటువం టి పదవికి బాధ్యతగా ఉంటూ, న్యాయ ంగా వ్యవహరిస్తూ మానవ హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లిన న్యాయ మైన పోరాటం చేస్తానని మురాల వాసు దేవ్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దర్శిలో కలెక్టర్ సుడిగాలి పర్యటన





కనిగిరి ఆర్.డి.ఓ జాన్ ఇర్విన్, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

### పంప్ హౌస్ పరిశీలన

ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి దర్శిలో గల ఒంగోలు బ్రాంచ్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్‌ను, దర్శి బ్రాంచ్ కెనాల్ నుండి దర్శి చెరువుకు నీరు సరఫరా చేసే పంపు హౌస్‌ను పరిశీలించి, వాటర్ లభ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్శి చెరువును, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ఫిల్టర్ బెడ్ యూనిట్‌ను రాపిడ్ శాండ్ ఫిల్టర్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దర్శి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిర్దేశించిన స్థలాన్ని పరిశీలించారు. కురిచేడు మండల పరిధిలో ఉన్న దర్శి బ్రాంచి కెనాల్ హెడ్ రెగ్యులేటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇరిగేషన్ ఎస్.ఈ మురళీకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్ధన్ ఆలి, ఆర్డిఓ జాన్ ఇర్విన్, దర్శి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి తహసీల్దార్ సుజాత, కురిచేడు తహసీల్దార్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయ ప్రదేశం పరిశీలన

దొనకొండలోని విమానాశ్రయంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడంతో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, మంగళవారం దొనకొండలోని విమానాశ్రయ ప్రదేశాన్ని పరిశీలించారు. విమానాశ్రయానికి ఎన్ని ఎకరాల భూమి అవసరం ఉంది, ఎంత భూమిని ప్రతిపాదించారు. అందులో ఏమైనా ఆక్రమణలు ఉన్నాయా అని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయానికి ప్రతిపాదిం చిన భూములకు సంబంధించిన వివరాలను మ్యాపుల ద్వారా ఆర్డీఓ జాన్ ఇర్విన్ కలెక్టర్ కు వివరించారు. దొనకొండ విమానాశ్రయ పూర్తి సమాచారం క్లుప్తంగా నివేదికను సిద్ధం చేసి అందజేయాలని ఆర్డీవోను ఆదేశించారు. కలెక్టర్ వెంట దర్శి నియోజకవర్గం ఇన్చార్జి డా గొట్టిపాటి లక్ష్మి, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ వసంతరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## ముగ్గురిని బలిగొన్న కరెంటు తీగ

**మొదటి పేజీ తరువాయి**పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. కనిగిరి డిఎస్పీ ఆర్.రామరాజు, నేతృత్వంలో సీఐ డి.వెంకటేశ్వరావు, ఎస్సై టి.త్యాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి

కనిగిరి మండలం పునుగోడులో విద్యుత్ షాక్‌తో ముగ్గురు యువకులు మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో యువకులు చనిపోవడం తనను కలచివేసిందని పేర్కొన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం చెల్లిస్తామని, అండగా ఉంటామని పేర్కొన్నారు.

### మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పునుగోడులో మృతి చెందిన బాలాజీ, గౌతమ్, నజీర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ముగ్గురు విద్యార్థులు మృతి చెందగా దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. మృతి చెందిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన సీఎం మృతి చెందిన కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందివ్వాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు సూచించారు.. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించి అండగా ఉండేందుకు తోడ్పాటునందిస్తానని ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు.

## మత్తు పదార్ధాలు రవాణా, విక్రయంపై ఉక్కుపాదం

**మొదటి పేజీ తరువాయి** ఉన్న నిందితులను, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలని సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లాలో ఎవరైనా గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాలు రవాణా చేసినా, విక్రయించినా, స్వీకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112/100 నెంబర్‌కు పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలను కోరారు.

# ప్రత్యేక ప్యాకేజీతో జిల్లాకు ప్రాణం

**మొదటి పేజీ తరువాయి** కేంద్రం సహకారం పెద్దగా లేకపోవడంతో ప్రతిపాదించిన ప్రాజెక్టులు నత్తనడకగా మారాయి. ఇదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ప్రకాశం జిల్లా గురించి పట్టించుకున్న దాఖలాల్లేవు. నాటి వరకు ప్రతిపాదించిన ఏ ప్రాజెక్టును కొనసాగించాలనే ఉద్దేశం లేకపోవడంతో ఆవి నీరుగారిపోయాయి. అయితే ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కేంద్రం ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రాకేజి ప్రకటించిన తరుణంలో పారిశ్రామిక రంగంలో జిల్లాకు మహర్దశ పట్టనుంది.

### దొనకొండ ఇండస్ట్రియల్ కారిడర్‌కు మహర్దశ

2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం దొనకొండలో ఇండ్రస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. ఇందుకోసం దొనకొండ మండలంలోని 21 గ్రామాల్లో 25 వేల ఎకరాల భూమిని గుర్తించారు. ఇందులో 12367 ఎకరాలు ప్రభుత్వ భూమి, 8,228 డికెడి భూమి, మరో 4,400 ఎకరాలు రైతువారి పట్టాభూములను గుర్తించి పారిశ్రామికవాడగా 4 రకాల సేవలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం డిపిఆర్‌లు సిద్ధం చేసింది. ఈక్రమంలో ఇక్కడ భూమి లభ్యత అధికంగా ఉండటంతో పాటు మరో రెండు మండలాల్లో 50 వేల ఎకరాల భూమి ఉందని గుర్తించిన తరుణంలో నాడు టిడిపి ప్రభుత్వం దొనకొండ ఇంద్రస్ట్రియల్ కారిడర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. అందులో భాగంగానే చైనా కంపెనీలు తమ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇదే సమయలో ఇండో ఉక్రెయిన్ టెక్నాలజీ ఎక్ఛేంజ్ ద్వారా విమానాల తయారీ, శిక్షణ, ఇతర పరిశ్రమలు ఏర్పాటుకు ఆసక్తి కనబరిచాయి. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ దొనకొండ ఇండ్రస్ట్రియల్ కారిడర్‌ను పూర్తిగా మరుగునపడేచింది. దాని ఊసే లేకుండా ఐదేళ్ల కాలం వెళ్లదీసింది. దీంతో టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన పరిశ్రమలు వెనకడుగు చేసే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకాశం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజి ఇస్తామని ప్రకటించడంతో దొనకొండకు పారిశ్రామిక వాడకు మరలా ప్రాణం పోసినట్లయింది. ఇప్పటికే దొనకొండలో రెండో ప్రపంచయుద్ధ సమయంలో ఏర్పాటు చేసిన ఏయిర్‌పోర్టు, గుంటూరు గుంతకల్ రైలు మార్గం, వెలుగొండ, నాగార్జున సాగర్ కుడి కాలువల నుంచి నీటి లభ్యత, దొనకొండ-రాయలసీమ నుంచి నాలుగులైన్ల రోడ్డు మార్గం ఉండటంతో పరిశ్రమలు త్వరితగతిన ఏర్పాటు చేసుకునేందుకు కావాల్సిన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయి. పరిశ్రమలు ఏర్పడితే జిల్లాలోని పశ్చిమ ప్రాంతం మొత్తం ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ప్రజలు అంటున్నారు.

### గాడిన పడనున్న కనిగిరి నిమ్జ్

ప్రకాశం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటనతో వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో 2014 టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మ్యాన్‌ఫాక్చరింగ్ జోన్(నిమ్జ్)లో కూడా కదలిక రానుంది. ఇప్పటికే నిమ్జ్ ఏర్పాటుకు 2015లో ప్రతిపాదించగా నాటి టిడిపి ప్రభుత్వానికి 4.37 లక్షల కోట్ల పెట్టుబడులు, 2.50 లక్షల మందికి ప్రత్యక్షం, పరోక్షంగా ఉపాధి, ఏటా 24 వేల కోట్ల రూపాయలు ఎగుమతులకు అవకాశం ఉందని వాయింట్స్ సంస్థ పేర్కొంది. ఇందుకోసం 14231 ఎకరాలను గుర్తించింది. దీనిపై ఏపిఐఐసి డిపిఆర్ తయారు చేసి కేంద్రానికి నివేదించగా నాడు కేంద్రం ప్రతిపాదించిన డిపిఆర్‌లో 37 శాతం మాత్రమే ఇస్తానని చెప్పడంతో అడ్డంకులు ఎదురయ్యాయి. అదే సమయంలో నిమ్జ్ కోసం 2016-17లో 3.50 కోట్లు విడుదల అయ్యాయి. కానీ 2019లో ఏర్పడిన వైకాపా ప్రభుత్వం నిమ్జ్‌ను పూర్తిగా గాలికొదిలేసింది. దీంతో ప్రతిపాదించిన నిమ్జ్ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు ఏర్పడక పోగా రోడ్లకు మాత్రమే పరిమితమయ్యింది. ప్రస్తుతం ప్రటికంచిన ప్రత్యేక ప్యాకేజ్ వలన రక్షణ, ఫార్మా, లాజిస్టిక్ వంటి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉంది.

### రామాయపట్నం పోర్టుకు మేలు

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రామాయపట్నం పోర్టు, ఏపిపి పేపర్ పరిశ్రమకు నాడు సిఎంగా ఉన్న నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. అనంతరం పోర్టు మేజర్ పోర్టు కాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించుకోవడంతో ఆర్థిక సహాయం చేయలేమని కేంద్రం ప్రకటించింది. అయితే వైకాపా ప్రభుత్వంలో పోర్టు నిర్మాణానికి అడుగులు పడిన ఐదేళ్లలో పనులు పూర్తి కాలేదు. రామాయపట్నం వద్ద ప్రతిపాదించిన ఏపిపి పరిశ్రమ వెనక్కి వెళ్లిపోయింది. పోర్టులో 4 బెర్త్‌లు ఏర్పాటు చేయాల్సి ఉండగా మొదటి బెర్త్ పూర్తిచేసి కార్గో హ్యాడిలింగ్‌కు 36 నెలల కాలపరిమితిని విధించారు. కాని కాలం పూర్తయినా నేటికి కార్గో హ్యాడిలింగ్ చేపట్టలేదు. కేవలం ఒక బెర్త్ మాత్రమే పూర్తయింది. అయితే జిల్లాకు ప్రకటించిన ప్రత్యేక ప్యాకెజ్ ఫలాలు పొందాలంటే రామాయట్నం పోర్టును ప్రకాశం జిల్లాకు అనుసంధానం చేయడం వలన జిల్లాకు ఎంతో మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. కేంద్రం ప్రకాశం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించడంతో జిల్లా అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని దీని ద్వారా జిల్లా వాసులకు ప్రత్యేక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా నేతల హర్షాతిరేకాలు

### హర్షం వ్యక్తం చేసిన మంత్రులు డోలా, గొట్టిపాటి, ఎమ్మెల్యేలు

### సీఎం చంద్రబాబుకు, కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా నేతలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడంపై జిల్లా మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణ రెడ్డి, బి.ఎన్ విజయ్‌కుమార్, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఎం.ఎం.కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రులు స్వామి, గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

# ఒక్క ఢిల్లీ పర్యటనతో రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్లు సాధించిన చంద్రబాబు

## తూనుగుంట్ల సాయిబాబా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఒక్క ఢిల్లీ పర్యటనతో రాష్ట్రానికి వేలాది కోట్ల నిధులు,పలు ప్రాజెక్టలు సాధించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకర్లతో ఆయన మాట్లాడుచూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో రాష్ట్ర రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు,పోలవరం నిర్మాణానికి పూర్తి నిధులు, విభజన చట్టంలోని ప్రతి అంశానికి పరిష్కారం, వెనుకబడిన జిల్లాలకు నిధులు మంజూరు, పారిశ్రామీకాభివృద్ధికి అతిపెద్ద క్యారిడార్లు నిర్మాణం,రోడ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు ఈరోజు కేంద్ర బడ్జెట్ లో ఆర్థిక మంత్రి ప్రకటించటం చంద్రబాబు చతురత,రాష్ట్ర అదృష్టం గా సాయిబాబా అన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్ర రాష్ట్ర పరస్పర సహకారానికి ఈ బడ్జెట్ నిదర్శనమని సాయిబాబా తెలిపారు.విజనరికీ,ప్రిజనరికీ ఉన్న తేడా రాష్ట్ర ప్రజలకు అర్థమైందని అన్నారు.భవిష్యత్ లో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో చెప్పిన హామీలు అన్ని అమలు చేసి, చంద్రబాబు సారథ్యంలో ప్రజలకిచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటదని అన్నారు.

**"ఢిల్లీలో ధర్నా దేనికి అయ్యా జగన్ రెడ్డి?"**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ విద్వ%శీ%సకర పాలనలో విచ్చిన్నమైన రాష్ట్రన్ని పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అడుగు లేస్తుంటే, కొలువుతీరిన 40 రోజుల్లో ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని, రాష్ట్రలో రాష్ట్రపతి పాలన పెట్టాలని ఢిల్లీలో ధర్నా చేస్తాననటం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడతూ ముఖ్యమంత్రిగా 5 సంవత్సరాలలో రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రత్యేకహెూదా కోసం గాని,పోలవరం నిర్మాణం గురించి గాని, బాబాయి హత్య గురించి గాని ఏనాడైనా ఢిల్లీలో ఎందుకు



ధర్నా చేయలేదని సాయిబాబా సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షనేతగా విశాఖ ఎయిర్ పోర్టులో పోలీసు అధికారులను, నేడు అసెంబ్లీ వద్ద పోలీసు అధికారులను బెదిరించడాన్ని జగన్ నైజాన్ని చెబుతున్నదని అన్నారు.జగన్ అధికారం కోల్పోయి 40 రోజులవుతున్నా ఇంకా జీర్ణించుకోలేక ఇలాంటి అసత్య ఆరోపణలతో ప్రజలను నమ్మించాలని చూస్తే,ప్రజలు అమాయకులు కాదని, ప్రజల అభిమతమేమిటో 164 సీట్లులో చంద్రబాబు కూటమిని గెలిపించి,నీ పట్ల ఉన్న వ్యతిరేకతను బహిరంగపరచినా నీకు జ్ఞానోదయం కాలేదా?అంటూ సాయిబాబా ఎత్తిపొడిచారు.ఇంకా నీవేషాలు,నీమాటలు నమ్మే స్థితిలో రాష్ట్రం లేదని, రానున్న రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో పోలవరం నిర్మాణం,అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచటం, ఎన్నికల ముందు చెప్పిన హామీల అమలుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి మరో 20 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని సాయిబాబా జోశ్యం చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, డొక్కు శ్రీనివాసరావులు, కొన్నిపాటి లోకానంద్, మండ్రు శ్రీనివాసరావు, గాత్రం భావన్నారాయణ,వడ్లమూడి నాగేశ్వరరావు,పంచాయతి సభ్యులు వంగర వీరయ్య, ఇస్మాయిల్,వేల్పూరి శ్రీనివా సరావు, షంషుద్దీన్, మున్వర్,మీర్ హుస్సేన్, యార్లగడ్డ పాండురంగారావు,పు నగుపాటి పున్నారావు,సుబ్బు, ఆదిన తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్‌ను సత్కరించిన

## మహిళా కళాశాల ప్రిన్సిపల్ కళ్యాణి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని దామచర్ల సక్కుబా యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. కళ్యాణి, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏం. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధ్యాపక బృందంతో కలిసి ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ డాక్టర్ డివి ఆర్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేసి వారిని అభినంది, శాలువాతో సత్కరించారు. తమ కళాశాల నాక్ ఏ ప్లస్ గ్రేడ్‌ని సాధించి యూజీసీ నుంచి అటానమీ అనుమతి పొంది నందున, ఆంధ్రకేసరి యూనివర్సిటీ నుంచి నోటిఫై చేయవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ అభ్యర్థించగా, యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ బివిఆర్ మూర్తి సంబంధిత ఉత్తర్వులు త్వరలో పంపుతామని హామీ ఇచ్చారు.

# ఉద్యమంలా జనసేన సభ్యత్వ నమోదు

## జడ బాల నాగేంద్ర యాదవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ ఒంగోలులో ఉద్యమంలా చేపడుతున్నట్లు జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ తెలిపారు. స్థానిక లాయర్ పేటలోని కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జడా మాట్లాడుతూ ఒంగోలు నగరంతో పాటు జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. జనసేన సభ్యత్వం తీసుకోవడం వలన ఆ కార్యకర్తకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆర్థిక భద్రత కల్పిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసే న పార్టీ లీగల్ సెల్ నాయకులు సుంకర సాయిబాబా, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణలు పాల్గొన్నారు.

**6వ రోజు డొక్కా సీతమ్మ అన్నదానం...**

పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలతో జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ నేతృత్వంలో ఒంగోలు చేపట్టిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. 6వ రోజు అన్నదాన కార్యక్రమానికి కాపు



నాయకులు ఆరిగ శ్రీనివాసరావు, మైన్యూస్ ఎండీ కొండూరి విశ్వసేన్‌లు విచ్చేసి అన్నదాన్ని ప్రారంభించారు. పేదలకు ఆకలి తీరుస్తున్న జడాను అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించదల్సిన వారు తమను సంప్రదించాల్సిందిగా జడా బాల నాగేంద్రం కోరారు.

## మంత్రి సోదరులు శివప్రసాద్ ను కలిసిన మండల రేషన్ డీలర్స్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల రేషన్ డీలర్లు మంగళవారం రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ను మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగుల పున్నారావు ఆధ్వర్యంలో రేపల్లెలో మర్యాదపూర్వకంగా కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై ఆయన స్పందించి మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అలాగే మండలంలోని 11 రేషన్ షాపులు రాజీనామాతో ఖాళీ అవగా వారి స్థానంలో కొత్తగా డ్వాక్రా గ్రూప్ లోని సభ్యులను ఇన్చార్జిగా నియమిస్తూ ఆర్డిఓ ఆర్డర్ కాపీలు జారీ చేశారు. ఆర్డర్ కాపీలను శివప్రసాద్ చేతుల మీదగా నియమితులైన డోక్రా గ్రూప్ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉచిత ఇసుక: జిల్లా జాయింట్ కలెక్టర్

రేపల్లే, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష . రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అందరికి ఉచిత ఇసుక అందుబాటులో ఉందని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ బి సుబ్బారావు తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు మంగళవారం బాపట్ల జిల్లా జాయింట్అక్రమ ఇసుక తవ్వకాలపై రేపల్లె డివిజన్ నందుగల సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అందరికీ ఉచిత ఇసుక అందుబాటులో ఉంచేందుకు వీలుగా మరిన్ని ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశానికి అనుకూలంగా ఉచిత ఇసుక ప్రజలకు ముఖ్యంగా భవన నిర్మాణ రంగ కార్మికులకు యజమానులకు అందుబాటులో ఉండే విధంగా ఇప్పుడు ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లు లకు అదనంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేయనున్నట్లు ఇందుకు సంబంధించి రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు మైనింగ్ శాఖ అధికారులు ప్రజలకు ఉచిత ఇసుక ఎక్కడ అందుబాటులో ఉంటుందో పరిశీలించి అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తారని దాని ప్రకారం దూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గర్లోనే ఇసుక లభ్యం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని జెసి తెలిపారు ఈ సమావేశంలో బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, రేపల్లె పోలీస్ డిఎస్పి మురళీకృష్ణ, పట్టణ సీఐ నజీర్ బేగ్, రూరల్ సీఐ మల్లికార్జున, మండల తాసిల్దార్ రవీంద్రబాబు, జిల్లా మైనింగ్ శాఖ ఉన్నత అధికారులు నదీ పరివాహక ప్రాంత పర్యవేక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి అభివృద్ధికి లక్ష విరాళం



ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధానిగా ప్రకటించారు. ఈ క్రమంలో అమరావతి అభివృద్ధిలో మేము సైతం అంటూ అన్నీ వర్గాల ప్రజలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తు న్నారు. ఈ క్రమంలో ఒంగోలుకు చెందిన సాయి నవీన్, వారి తాతయ్య కృష్ణారావులు ముందుకు వచ్చారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనే యస్వామి, దామచర్ల సత్యలకు లక్ష విరాళం అం దజేశారు. అలాగే వీరు గతంలో కూడా లోకేష్ యువగళం ప్రోగ్రాంలో వీరి వంతు అనేక కార్యక్రమాలు నిర్వహించారు, సహాయ సహకారాలు అందించారు. అమరావతి అభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యం అయినందుకు దాతలను అభినందించారు.

# ఆంధ్ర ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా కేంద్రం బడ్జెట్

- ఏపీ అభివృద్ధి పై ఎన్ డి ఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రకటించడం హర్షనీయం
- బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఏపీ అభివృద్ధి పై బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని భారతీయ జనతా పార్టీ నాయ కుడు, మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభా కర్ ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ సమావేశాలలో తలపెట్టిన బడ్జెట్ సమావే శంలో ఏపీ రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్లు రూపాయలు మంజూరు చేస్తున్నామని, అవసరమైన నిధులను మరింత మంజూరు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.గత ఐదు సంవ త్సరాల పాలనలో అభివృద్ధిలో వెనకడుగులో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్పడం సంతోషనియమన్నారు. సాధ్యమైనంతవరకు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అదేవిధంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిం చరన్నారు. విశాఖ-చెన్నై ఓర్వకల్లు-బెంగళూరు పారిశ్రా మిక కారిడార్ కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిం చడం గొప్ప విష యం అన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పా టుకు తోడ్పాటు అందిస్తామని, ఉద్యోగాలు,నైపుణ్య అవకా శాలు కల్పిం చేందుకు పూర్తిస్థాయిలో ఆంధ్రప్రదేశ్ కు సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ప్రధానంగా విభజన చట్టానికి కట్టుబడి ఉండడంతో పాటు ఏపీలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు పార్లమెంటులో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవ కాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వెళుతుందని తెలిపారు.




## రికార్డులు పరిశీలించిన జిల్లా ఎస్పీ దామోదర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణమంతా పరిశీలించారు. అనంతరం ఆయన పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధులు పట్ల చిత్తశుద్ధిత పనిచేసి మండల ప్రజలకు భద్రత కల్పిస్తూ పోలీస్ స్టేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ పోలీసు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, స్థానిక ఎస్సై పున్నారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు మరమ్మత్తు పనులు త్వరితగతిన చేపట్టండి

### జిల్లా కలెక్టరు తమీమ్ అన్సారియా

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఒంగోలు-కర్నూలు రహదారిలోని చీమకుర్తి మండలంలోని మర్రిచెట్లపాలెం-బూదవాడ గ్రామాల వద్ద దెబ్బతిన్న రోడ్డును మంగళవారం జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా రహదారులు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు మర మ్మత్తు పనుల ఎస్టిమేషన్స్ తదితర వివరాలను ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక కోటి 70 లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మత్తు పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, లో లెవల్ రోడ్డు ఉన్నందున షుమారు 2 అడుగుల మేర లెవలింగ్ చేసి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని ఎస్.ఇ.దేవానందం జిల్లా కలెక్టరుకు వివరించారు. జిల్లా ప్రధాన రహదారుల్లో ఒకటైన ఈ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరతగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కలెక్టరు వెంట ఆర్ అండ్ బి ఎస్.ఇ.,దేవానందం, ఇ.ఇ.,గోపి నాయక్, డి.ఇ.,అరుణ కుమారి తదితరులు ఉన్నారు.

## రాష్ట్రానికి భారీ నిధులు కేటాయింపు హర్షణీయం

### పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: లోక్‌సభలో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నందు రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించడం హర్షణీయమని పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేలకోట్లు, పోలవరం పూర్తి చేస్తామని, రాష్ట్రంలోని రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో చేసిన ప్రసంగంలో వివరించడం పార్లమెంట్లో హర్షధ్వానాలతో సభ దద్దరిల్లిందని పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కలలుగన్న రాజధాని, అభివృద్ధికి తన వంతు కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో కనిగిరి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

# సాగు, తాగునీటి సమస్యలు తీర్చండి

### నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో చర్చించిన ఎమ్మెల్యే ఇంటూరి





కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. సచివాలయంలో ఇద్దరినీ విడివిడిగా కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. కందుకూరు ప్రాంత రైతుల సాగునీటి అవసరాలు తీర్చే రాళ్లపాడు రిజర్వాయరుకు, సోమశిల ప్రాజెక్టు నుంచి నీరు సక్రమంగా విడుదల కావడం లేదని నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి ఏటా సోమశిల నుంచి 1.5 టిఎంసీల నీరు విడుదల కావాల్సి ఉండగా, కొన్నేళ్ల నుంచి నీటి సరఫరా సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాళ్లపాడు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండితే ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. తక్షణం రాళ్లపాడు ప్రాజెక్ట్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే కోరారు.

మరోవైపు పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నుంచి, కందుకూరు నియోజకవర్గానికి ప్రత్యేక కెనాల్ ద్వారా నీటిని తరలించే అవకాశాన్ని పరిశీలించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ను అభ్యర్థించారు. వెలిగొండ తూర్పు ప్రధాన కాలువ నుంచి, ప్రత్యేకంగా కెనాల్ ఏర్పాటు చేస్తే కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం, వలేటివారిపాలెం, కందుకూరు మండలాలకు సాగు,తాగునీరు అందించవచ్చని చెప్పారు. మూడు మండలాల్లోని 40 చెరువులను కృష్ణా జలాలతో నింపడం ద్వారా, సుమారు 35 వేల ఎకరాలను కొత్తగా సాగులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని వివరించారు. దీనివల్ల తాగునీటి సమస్య కూడా పూర్తిగా తీరుతుందన్నారు. వెంటనే ఈ కెనాల్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియను మొదలుపెట్టేలా చూడాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబును కోరారు. ఇందుకు సంబంధించిన వివరాలను మ్యాప్ రూపంలో ఇద్దరికీ నాగేశ్వరరావు వివరించారు. నియోజకవర్గానికి ఉపయోగపడే ఈ అంశంపై వెంటనే దృష్టి పెడతామని వారిద్దరూ నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు.

అలాగే ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా, కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా నాగేశ్వరరావు విన్నవించారు.

## ప్రజా రాజధాని అమరావతికి నిధులు మంజూరుపై హర్షం

### గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా కేంద్ర బడ్జెట్, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిఅన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలతోనే రాష్ట్రానికి నిధులు వచ్చాయని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు, ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయంపోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం,భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైందన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని రోడ్‌లకు ప్రత్యేక సాయం హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు, కేంద్ర బడ్జెట్లో వెనకబడిన జిల్లాల అభివృద్ధిలో ప్రకాశం జిల్లా ఉండడం మన అభివృద్ధికి మైలురాయిగా చెప్పవచ్చుఅని అన్నారు.ప్రకాశం జిల్లాలో ఉన్న దర్శి ప్రాంతం కూడా ఉండడం కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మనకు శుభ పరిణామంగా చెప్పవచ్చు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోదీని ఒప్పించి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లా జాబితాలో చేర్చి అభివృద్ధికి బాటలు వేయడం మనందరి అదృష్టంగా భావించవచ్చు.

## కనిగిరి విద్యుత్ షాక్ ఘటనపై మంత్రి గొట్టిపాటి తీవ్ర దిగ్భ్రాంతి

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పునుగోడులో విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు మృతి చెందడం పట్ల రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ షాక్ తో ముగ్గురు యువకులు చనిపోవడం తనను కలిచివేసిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకి ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం చెల్లిస్తామని, అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## టిడిపి రాష్ట్రఅధ్యక్షులు శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన బత్తుల



పొదిలి,మేజర్ న్యూస్ : రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు యాదవ్ ను మర్యాదపూర్వకంగా రాష్ట్ర బీసీ సెల్ నాయకులు బత్తుల వెంకటేష్ యాదవ్ మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు, బీసీల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా అన్నారని చెప్పారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ చావలి సునీల్ ఉత్తర్వుల మేరకు చీరాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి అధికార సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు.పలువురు అధికారులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ముఖ్య ఉద్దేశం, ఉపయోగాలు, లక్ష్యాలు తెలుసుకొని ప్రతి ఒక్కరూ ఈ చట్టం ద్వారా తమకు కావలసిన సమాచారాన్ని పొందాలన్నారు. సమాచార హక్కు అనగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ సమాచారాన్ని అయినా ఈ చట్టం కింద పొందగలిగే హక్కు ప్రతి పౌరునికి ఉంటుందన్నారు. అయితే ఈ చట్టం ద్వారా అవసరమైన సమాచారం మాత్రమే పొందగలరని సహ చట్టం ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శోభారాణి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు, అగ్రికల్చర్ ఏవో సుమతి, డి.ఇమ్మానుయేలు, మాజీ జడ్పీటిసి చంద్రమౌళి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రత్యేక దృష్టి: కమిషనర్ సత్యనారాయణ

అద్దంకి, మేజర్‌న్యూస్: వార్డులలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పురపాలక కమిషనర్ సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక తెదేపా నేతలతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన కమిషనర్ కు స్థానికులు పలు సమస్యలను వివరించారు. సీసీ డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యతోపాటు ఖాళీ ప్రదేశాలలో చిల్ల చెట్లు తొలగించాలని, అదే విధంగా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషనర్ స్పందిస్తూ ఖాళీ స్థలాల్లో పెరిగినటువంటి చిల్లచెట్ల తొలగించే విషయమై ఆ స్థల యజమానులకు నోటీసులు ఇస్తామని, అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ మార్చే విషయమై విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక శాఖ అధికారులతో పాటు స్థానిక తెదేపా నేతలు అంకం నాగరాజు, చుండూరి మురళి



సుధాకర్, కాలేషా, కురిచేటి చిన్ని, విశ్వరూపాచారి, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, తదితరులున్నారు.




## మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సొసైటీ ఫర్ ట్రైనింగ్, ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ సహకారంతో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్‌ని పాడుచేసుకోవద్దని తెలిపారు. అనంతరం సైబర్ క్రైమ్ కౌన్సిలర్ సాయి సైబర్ నేరాలు, చట్టాలు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ హెడ్ డాక్టర్ జి.నవనీతకృష్ణన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం నూతన అధ్యక్షునిగా కాట్రగడ్డ రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆదిత్య పాలిషింగ్ యూనిట్‌లో జరిగిన సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సమావేశానికి చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు.

– అధ్యక్షులుగా కాట్రగడ్డ రమణయ్య, కార్యదర్శి నూకల సురేంద్రకుమార్, ఉపాధ్యక్షులుగా షేక్ అహ్మద్ భాషా, కోశాదికారిగా సాయి, కమిటీ సభ్యులుగా రామకృష్ణ, సంపత్‌రెడ్డి, కె.కిషోర్, మారం సుబ్బారెడ్డి, గోరంట్ల చెన్నయ్య, గౌరవాధ్యక్షులుగా చిన్నపురెడ్డి మస్తాన్ రెడ్డి, గోగినేని నాగయ్య, జిల్లా ప్రతినిది గంగాధరరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్బంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా అభినందనలు తెలియజేశారు. పాలిషింగ్ యూనిట్ల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ తీర్మానించింది.



## కౌలు రైతులకు అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామ రైతు సేవ కేంద్రం నందు సీసీఆర్‌సి మీద కౌలు రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సుకు మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ నాయక్, వి.హెచ్.ఎ పి.కోటేశ్వర రావు నాయక్,వి. ఆర్.ఓ డి.నాసరయ్య, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు దారులందరు కౌలు కార్డు తీసుకోవాలని కోరారు. కౌలు కార్డు వాళ్ళ రైతు లకు నష్టం ఏమి లేదు అని తెలిపారు. రైతులు తన పొలం వేరే వాళ్లకు పోతుందని అపోహ పడుతున్నారని. ఆలా ఏమి జరగదనికౌలు కార్డు విలువ 11నెలలు మాత్రమే అని అన్నారు.

## నిర్మలమ్మ బడ్జెట్ సంతృప్తి నిచ్చింది

### బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రంగాల ప్రజలకు సంతృప్తినిచ్చిందన్నారు బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్థూలంగా మాట్లాడిన డాక్టర్ ఏలూరి.. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుందని అన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన-నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన-ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాతతరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు బడ్జెట్ చూస్తే అర్థమవుతుందన్నారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సాహించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యంగా కేంద్రం ఏపీకి వరాల జల్లు కురిపించిందని చెప్పారు. వాటర్, పవర్, రైల్వే, రోడ్ల రంగంలో ఏపీకి అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలిచిందని చెప్పారు. ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైన



అమరావతికి ఏకరూపేనా రూ. 15 వేల కోట్లు కేటాయించడం ప్రధాని నరేంద్ర మోదీ దాతృత్వానికి నిదర్శనమన్నారు. ఏపీ ప్రజల బాధలు మనసుతో విన్నారు కనుకనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారని ఇకపై అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌ని చూస్తారు. భారీ మొత్తంలో నిధులు రాబట్టడంలో కృషి చేసిన ఏపీ ఎంపీలకు అభినందనలు. ప్రత్యేకంగా చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు అంటూ డాక్టర్ ఏలూరి బడ్జెట్‌పై తన స్పందన తెలియజేశారు.

## సరిపూడి సుజుకి నూతన షోరూం ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన సాంకేతిక, అధునాతన సౌకర్యాలతో, అనుభవం గల సిబ్బందితో నూతన స్వంత భవనం నిర్మించి, ఒంగోలు, పరిసర గ్రామ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని సరిపూడి సుజుకి అధినేత సరిపూడి అనిల్ చెప్పారు. కస్టమర్ అందరూ ఈ అవకాశంను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజుకి కంపెనీ అధికారులు, కస్టమర్స్, స్టేట్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్, దాయనేని ధర్మ, లోకల్ మెకానిక్ సోదరులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సరికొత్త స్కూటర్‌ను లాంచ్ చేశారు. సరిపూడి సుజుకి నూతన షోరూం నందు గల ఫెసిలిటీస్‌ను చూసి అందరూ సంతోషం వ్యక్తపరిచారు. సేల్స్, సర్వీస్ స్పేర్స్ అందుబాటులో ఉంటాయని సరిపూడి సుజుకి అధినేత తెలిపారు.





## సాగర్ నీరురాకతో రైతన్నల్లో హర్షం

కురిచేడు, మేజర్‌న్యూస్: సాగర్ జలాలు రైతులకు అవసరమైన సీజన్లో రావడంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సాగర్ జలాలు రావటంతో త్రాగునీరుతో పాటుగా ఆరుతడి పంటలు కూడా పండించుకోవచ్చని మండలంలో రైతన్నలు చాలా ఆనందంతో ఉన్నారు. ఈ సాగర్ జలాల వల్ల మండలంలో భూగర్భ జలాలు పెరుగుతవి. దీంతోపాటు కురిచేడు మండలంలో కాటమూరు పల్లె, పేరుమట్లపాలెం, గొల్లపాలెం కురిచేడు అగ్రహారం దేకనకొండ, పెద్దారం, బయ్యారం గ్రామాల్లో ఉన్న రైతులు ఆరుతడి పంటలు మిరప, పత్తి, కంది మొదలైన కమర్షియల్ పంటలను వేసుకోవచ్చని అలాగే తాగునీటి సమస్యను పరిష్కరించుకోవచ్చని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## పోలవరం, అమరావతికి నిధులు కేటాయించడం హర్షణీయం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: నేడు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వికసిత భారత లక్ష్యంగా రూపదిద్దుకున్నదని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, పార్టీ అధ్యక్షుడు బి. ఓబుల్ రెడ్డి, పార్లమెంటు కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు ముఖ్యంగా పేదలకు, యువతకు, మహిళలకు, రైతులను దృష్టిలో ఉంచుకొని 2047లో వికసిత భారత నిర్మాణంలో భాగంగా రూపొందించడం జరిగిందిని. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ నినాదంతో ప్రధాని మోదీ గ్యారెంటీ మార్క్ వికసిత ఆంధ్రప్రదేశ్‌కు బాటలు పరుస్తుందని పేర్కొన్నారు. రాజధాని అమరావతికి 15,000 కోట్లు, పోలవరం నిర్మాణానికి అవసరమైన నిధులు బడ్జెట్‌లో ప్రకటించడం నిదర్శనం అని వెల్లడించారు. విభజన హామీలు పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక, పరిశ్రామిక కారిడర్ తదితరాలు ఆంధ్రను స్వర్ణంధ్రాగా మార్చుతాయని తెలిపారు.



## ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తా

### కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం ప్రసాదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మౌలిక వసతుల కల్పనకు, కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం ప్రసాదు పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఇంకొల్లు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ మెంబర్లు పరాంకుశం శ్రీనివాసమూర్తి, అవనిగడ్డ శేషయ్య, నూకల సుబ్రహ్మణ్యం, లెక్చరర్లు శివరామకృష్ణ, మనోహర్ రెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సముద్ర ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి

చీరాల, మేజర్‌న్యూస్: సముద్రంలో ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం తీర ప్రాంతమైన వాడరేవులో సిబ్బందితో కలిసి పర్యటించారు. పర్యాటకులకు ప్రమాదాలపై సూచనలు చేశారు. నిర్దేసించిన ప్రదేశాల్లోనే స్నానాలు ఆచరించాలని చెప్పారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదాల బారిన పడరాదని హెచ్చరించారు. ఎస్సై వెంట స్టేషన్, మెరైన్ సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వేతనాలను తొందర్లోనే విడుదల చేయాలని ఉపాధి హామీ పనులు పునర్దించాలని బడ్జెట్లో నిధులు పెంచాలని కోరుతూ మండలంలో మంగళవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి చేపూరి రామచంద్ర రావుకి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ కార్యదర్శి రాయల మాలకొండయ్య మాట్లాడుతూ కూలీలు చేసిన పనికి 15 రోజుల్లో వేతనాలు ఇవ్వాలని ఉపాధి చట్టం చెబుతున్నది కానీ గత రెండు నెలలకు పైగా వేతన బకాయిలు ఆగిపోయాయని, వెంటనే బకాయిలు విడుదల చేసి ఆలస్యానికి వడ్డీతో కలిపి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని వారు అన్నారు. గత 50 రోజులుగా మండలంలో ఉపాధి హామీ పనులు ఆగిపోయాయని వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ పేదలకు పెద్ద ఆసరాగా ఉన్నాయి. ఈ పనులు లేనందు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పని చూపని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉంది. దాన్ని అమలు చేయాలని లేదా వెంటనే పని ప్రారంభించాలని వారు అన్నారు. సంవత్సరాలు తరబడి పనిముట్లు ఇవ్వటం లేదని టెంట్లు, మెడికల్ కిట్లు, పేస్లిప్లు లేవని పనిచేసే చోట మజ్జిగ, గడ్డపార్లు, పదునుకి ఇచ్చే అమౌంట్ లేదని ఇవి పునరుద్ధించాలని వారు కోరారు. ఏడాదికి 200 రోజులు పని కల్పించి, కనీస వేతనం రూ.600లకు పెంచాలని, పని ప్రదేశంలో ప్రమాదంలో వేతనదారులు మరణిస్తే 10 లక్షలు ఎక్స్రేషియా ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్లు విడుదల చేయాలని వారన్నారు. మండలంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించుతున్నారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగడాల చక్రిరావు, చల్లా పెద కాశయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన ఎరువులు మాత్రమే అమ్మాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని ఎరువులు, పురుగు మందులు, విత్తన షాపులను, ఖచ్చితంగా తనిఖీలు చేసి, నమునాలను పరీక్షలుకు పంపిస్తామని, నాణ్యత లోపం ఉంటే అన్నింటిని సీజ్ చేసి కోర్టుకు సమర్పిస్తామని, మండల వ్యవసాయధికారి బి.ప్రసాదరావు తెలిపారు. తూర్పు గంగవరంలోని శ్రీలక్ష్మి వెంకట రమణ జనరల్ మర్చంట్‌ని ఆకస్మిక తనిఖీ చేసి 10-35.10 14 ఎరువుల నమునాలను, క్లోరిపైరిఫాస్, పురుగు మందుల నమూనాలను తీసుకొని, రీజనల్ కోడింగ్ సెంటర్ తాడే పల్లి గూడెంకు పంపించడం జరిగిందని, పరీక్షలలో ఫెయిల్ అయితే కోర్టుకు సమర్పిస్తామని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ నాగరాజు, షాపు డీలర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎంపీడీవో రామచంద్రరావు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగండ్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్.రామచంద్రరావు, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీడీవో రామచంద్రరావు ఎంఈఓ దాస్ ప్రసాద్ చిన్నారులతో పలకలపై అక్షరాలు దిద్దించారు. ఎంపీడీవో రామచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల ఉపాధ్యాయులచే మెరుగైన విద్యను అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల కోసం అందజేసే ప్రతి పథకాన్ని అవకాశాన్ని ప్రతి విద్యార్థి విద్యార్థిని ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్.రామచంద్రరావు, మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు

మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ సామాన్య ప్రజానికంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. జీవవైవిద్యాన్ని కాపాడాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని మేధావులు విద్యావేత్తలతో కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు గుండాల ముక్తేశ్వరరావు, అధ్యాపకులు భూపని నారాయణ, వి.వనజ, ముతకపల్లి శ్రీనివాసరెడ్డి, పాలిశెట్టి నవీన్, పివి ఆంజనేయులు, ఎ.భానుకుమార్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

### మండల ప్రజల అభ్యర్ధన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు ప్రజలే దేవుళ్ళు ప్రజాస్వామ్య పరిరక్షణ తమ లక్ష్యం అంటూ ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం తప్ప అధికారం చేపట్టిన తర్వాత మండలంలోని గ్రామాల సమస్యలపై మండల స్థాయి అధికారులు దృష్టి సారించగా పోవడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఐదుసంవత్సరాలు పరిపాలన చేసిన ప్రజా సౌలభ్యం కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు ఆర్థిక భరోసా తప్ప గ్రామ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతను గుర్తుచేస్తుందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం మండలంలోని 24 గ్రామ పంచాయతీలో ప్రజలకు ఎదురవుతున్న సమ స్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి నియోజకవర్గ అధికార ప్రతినిధులకు జిల్లా అధికారులకు, నాయకులకు తెలియజేసి అవసరమైన నిధులు మంజూరు చేయించి గ్రామాల్లో ఎక్కడ నీటి సమస్యలు ఉన్నాయి. ఎక్కడ అంతర్గత రహదారులు నిర్మాణం చేపట్టాలి అనే విషయాలను తెలుసుకొని గత ప్రభుత్వం కంటే మిన్నగా నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపట్టాలని మం డల ప్రజలు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యక్తిగత ప్రయోజనంకోసం చౌక దుకాణాలు జాతి ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్అసిస్టెంట్లు పొదుపు గ్రూపులపై సర్వీస్ చేసే వారి పోస్టుల కోసం తాపత్రయపడ్డ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని లేనిచో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం అధికారంలో ఉన్న అధికార పార్టీ నాయకులకు ప్రజావ్యతిరేకతను కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొంటాయని మండల ప్రజలు టిడిపి నేతలకు సున్నితంగా తెలియజేస్తున్నారు. ఈ విషయంలో అధికార పార్టీ నాయకులు, అధికారులు గ్రామాల్లోని సమస్యలపై ప్రతిసారించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తారో లేక అధికారం ఉంది కదా అని వైసిపి మాదిరి నిర్లక్ష్యం వహిస్తారో వేచి చూడాల్సిందే మరి.



## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పురపాలక సంఘానికి సంబంధించి కార్యాలయం నందు మంగళవారం రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్,వార్డ్ అడ్మినిస్ట్రేటివ్, సెక్రటేరిల సిబ్బందితో కమిషనర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ పట్టణంలో పురపాలక సంఘమునకు సంబంధించి ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలముల పన్నుల వసూలు త్వరితగతిన వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. మార్కెట్లకు సంబంధించి లీజులు, షాపులకు సంబంధించి అద్దెలు ఆలస్యం లేకుండా వసూలు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పట్టణంలోని ఆర్ఓబి డౌన్ వద్ద రోడ్డు మార్గం లేనందున రోడ్డును పరిశీలించటం జరిగింది. అనంతరం రోశయ్య కాలనీ నందు వర్షాకాల దృష్ట్యా వర్షపు నీరు నిల్వ ఉండి అంటువ్యాధులు ప్రబల్చున్నాయని అక్కడ ప్రాంత ప్రజలు తెలపడం జరిగింది. ఆ ప్రాంతాన్ని తక్షణమే నిల్వ ఉన్న మురుగు నీటిని మోటార్ ఇంజన్ల ద్వారా బయటకు పంపిస్తామని అన్నారు.వీలైనంత త్వరలో శ్వాసిత పరిష్కారంగా దండుబాట వరకు కాల్వలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ముక్కోణపు పార్క్ వద్ద గల డ్రైనేజీ కల్వర్టు రిపేర్ అయి ఉన్నందున వెంటనే రిపేర్ చేయించవలసినదిగా ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హైస్కూల్ రోడ్‌లో గల అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15న అన్న క్యాంటీన్‌ను ప్రారంభించవలసిందిగా ప్రభుత్వం తెలిపినందున వెంటనే ఆ పనులను పరిశీలించి ఇంజనీరింగ్ సిబ్బందితో మాట్లాడి అన్నా క్యాంటీన్ నందు జరుగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఇ యేసయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కొల్లిపర నాగయ్య మరియు మలాది శ్రీనివాసరావు సౌజన్యముతో కాకాని పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏడు వేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్, పెన్ను, బిస్కెట్స్, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ రోటరీ క్లబ్ స్నేహం, సేవా, సహకారం అనే సూత్రాలతో ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలలో పనిచేస్తున్నదని, మండలంలోని పాఠశాలలకు అవసరమైన కుర్చీలు, బీరువాలు, నోట్ బుక్స్ సమకూర్చడంలో సహకరిస్తుందని పేర్కొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పిల్లలు బాల్యం నుండి తల్లి తండ్రులను, గురువులను, పెద్దలను గౌరవించాలని, మంచి వారిని స్నేహితులగా చేసుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం దాత కొల్లిపర నాగయ్యను రోటరీ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్ పంపిణీ చేసినందుకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ ములో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర్ రావు,ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, కొల్లిపర నాగయ్య, తాళ్లూరి బాబురావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్, విద్యా కమిటీ ఛైర్మన్ చందు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల వార్షిక తనిఖీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దోసకాయలపాడు గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారులు జి.సుబ్బయ్య, యల్.సుధాకరరావు వార్షిక తనిఖీని నిర్వహించటం జరిగినది. ఈ తనిఖీలో ముఖ్యంగా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరియు విద్యార్థుల అభ్యాసనా సామర్ధ్యాలను, పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించి తగు చూచనలు, సలహాలను ఇవ్వటం జరిగినది. ఈ తనిఖీలో పానెల్ ఉపాధ్యాయులు కొండయ్య, నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నాదేవి, ఉపాధ్యాయిని ఆశాజ్యోతి, సి.ఆర్.పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఏపికి నిధులు కేటాయించడం హర్షణీయం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల భారతప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్‌లకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాసులురెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉందన్నారు. ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రకటించారని, అంతేకాకుండా అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని చెప్పడం హర్షణీయమన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రకాశం రాయలసీమ,



## ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎఫర్ట్ ఆఫీసు నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి మాదాల సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు కొర్రపాటి కాజారావు, షేక్ ఖాజా హుస్సేన్, రావి అంకమ్మ చౌదరి, చెన్నుపాటి బసవరాములు, గోవాడ వెంకటేశ్వర రావు, జాష్టి కోటేశ్వరావు, కొయ్యలమూడి హనుమంతరావు, మోటుపల్లి అంకయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.

# మైలుచర్ల గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు పరిశీలన

## గ్రామస్థులతో మాట్లాడిన డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వరరావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు పంచాయతీ పరిధిలో అటవీప్రాంతంలో గల మైలుచర్ల గ్రామంలో పాఠశాల సదుపాయం లేక పిల్లలు విద్యాభ్యాసానికి దూరంగా ఉన్నారని గతంలో పలుమార్లు స్పందన కార్యక్రమంలో గ్రామస్థులతో కలిసి గ్రామపెద్దలు దొరతిరపతయ్య, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి డాక్టర్ గౌస్ బాషా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో వినతిపత్రం అందజేయడంతో జిల్లాఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మంగళవారం మార్కాపురం డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడగా తమపిల్లలను చదివించుకోవాలంటే సుమారు ఆరుకిలోమీటర్ల దూరం వెళ్ళవలసి వస్తున్నందున అంతేకాకుండా రవాణా సదుపాయం లేనందున విద్యకు పిల్లలు దూరంగా ఉండవలసి వస్తున్నట్లు తెలపగా గ్రామంలో పిల్లలు గురించి అడగ్గా సుమారు 25మంది పిల్లలవరకు ఉంటారని డిప్యూటీ డిఇఓకు గ్రామస్థులు వివరించారు. ఈ సందర్భంగా వెంటనే జిల్లాఉన్నతాధికారులకు నివేదిక పంపించి పాఠశాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్థులు పిల్లల వివరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వరరావు,ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాదరావు, గ్రామపెద్దలు దొరతిరపతయ్య, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, చెన్నపునాయునిపల్లె పాఠశాల హెచ్‌యం చాంద్ బాషా, దొరరంగస్వామి, నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.





# వల్లూరు ఉన్నత పాఠశాల కెరియర్ ఎడ్యుకేషన్‌కు ఎంపిక

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు ఉన్నత పాఠశాల కెరీయర్ ఎడ్యుకేషనుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందాడి రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష, ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ యూనివర్సిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విజయనగరం, విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో ఎంపిక చేయబడిన ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ప్రారంభించబడుతున్న కెరీర్ ఎడ్యుకేషన్ వల్లూరు ఉన్నత పాఠశాలను ఎంపిక చేయటం ఆనందంగా ఉందన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఉద్దేశించబడిన స్వీయ అభ్యాసన కార్యక్రమం ప్రారంభ సదస్సులో ఒంగోలు సమగ్ర శిక్ష ఏపి ఎంఓయం రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు స్వీయ అవగాహన, జీవన నైపుణ్యాలు అలవడటంతోపాటు కెరీర్ ఎంపిక అవకాశం కలుగుతుందని తెలిపారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని జి.నివేదిత మాట్లాడుతూ జిల్లా నుండి ఎంపి కాపాడిన 20 పాఠశాలలతో పాటు 21వ పాఠశాలగా తమ పాఠశాల ఎన్ని కావడం జరిగిందని తెలిపారు. పాఠశాలకు ఉన్న అర్హత ప్రమాణాల వలనే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. తమ పాఠశాల కెరీర్ ఎడ్యుకేషన్‌కు ఎంపిక కావడం పట్ల తనతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ రోజు ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసి, నిపుణ్ భారత మిషన్ ప్రతిజ్ఞను రమేష్ ఆధ్వర్యంలో చేయించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నివేదిత, నారాయణ రావు, మహేశ్వర రావు, గోపాల రెడ్డి, రఘునాథ రెడ్డి, వెంకటరావు, వెంకట శేషమ్మ, అనిత జ్యోత్స్న, జయ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## వాహనాలకు ఆర్‌టిఓఇచ్చినటువంటి నంబర్ ప్లేట్స్ వాడాలి

### – చీమకుర్తి సి.ఐ.సుబ్బారావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్/ఆటో/కార్‌ల మీద ఆర్.టి.ఓ. ఇచ్చినటు వంటి నంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదని, నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని ఇతరుల తాలుకా అని రాయకూడదని చీమకుర్తి సి.ఐ.సుబ్బారావు వాహనదారులకు తెలియజేశారు. అంతే కాకుండా వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపరాదని, మోటారు సైకిల్‌మీద ఇద్దరుకు మించి ప్రయాణించకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని మరియు రాష్ డ్రైవింగ్ చేయరాదని, మోటర్ సైకిల్ నడుపు వారందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాల్సి ఉంటుందన్నారు. వాహనాలు అన్ని నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలందు నిలుపదల చేయాలని, ట్రాఫిక్‌కు గాని ఇతరులకు గాని అంతరాయం కలిగించకూడదన్నారు. వ్యాపారస్తులు తమ షాప్‌ల ముందు/రోడ్ మీద పార్కింగ్ చేపించకూడదన్నారు. మాదకద్రవ్యాలు సేవించరాదని, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు గురించి సమాచారం తెలిపిన యెడల చీమకుర్తి ఎస్.హెచ్.ఓ.సెల్ నంబరు 9121102131, పోలీస్ స్టేషన్ సెల్ నంబరు 9154880849, సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్‌లలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయకూడదు మరియు ఓ.టి.పి.లు ఇతరులకు చెప్పకూడదు.

# ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలి

పొదిలి, మేజర్ న్యూస్ : జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని నైపుణ్యాన్ని పెంచుకొని ముందుకు సాగాలని న్యూఢిల్లీ జిఎస్టి, కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ మధుబాబు కోరారు. మంగళవారం పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోకపోతే నష్టపోల్సి వస్తుంది అన్నారు. మధు బాబు కుమార్తె కుమారీ. ఎస్.సాహితీ విన్సీ మాట్లాడుతూ జీవితంలో కష్టపడి చదవడం,ఎంచుకున్న లక్ష్యాన్ని విడవకుండా సాధించేంతవరకు పోరాడుతూ జీవితంలో ఏదైనా సాధించగలననే నమ్మకంతో బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగో లో అంతర్జాతీయంగా పబ్లిక్ పాలసీ నందు రెండవ ర్యాంక్ సాధించిన సాహితీ విన్సీ మరియు 2023-24 విద్యాసంవత్సరంలో బైపీసీ గ్రూప్ నందు ప్రతిభ కనబరిచిన డి.కాలేబు ను రెవరెండ్. ఎం.శామ్యూల్ శేఖర్ మెమోంటో,ప్రశంసాపత్రం మరియు శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ బి.జయానందం, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ తారవాణి , అధ్యాపకులు షేక్ సఖినాభి, వి రామలక్ష్మి, కే వెంకటేశ్వర్లు,సి ఎస్ సుబ్బారెడ్డి, రమణారెడ్డి, ఏం సుభాని, పి సుజాత ,సాలమ్మ, ఎస్ సాలయ్య, యేసయ్య, ఎస్ డీ యాసిన్, వై శాంతి ప్రియ,వై పద్మారావు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## చంద్రబాబు కృషి ఫలితంగానే రాష్ట్రానికి ప్రత్యేక నిధులు



మార్టూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, సంప్రదింపుల ఫలితంగానే ఎన్నో ఏళ్ల తర్వాత రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లోనే ప్రత్యేక నిధుల కేటాయింపులు జరిగాయని తెలుగుయువత నాయకులు కావూరి గోపి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించి నందుకు గాను కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు కావూరి గోపి కృతజ్ఞతలు తెలిపారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి చూపిన అసమర్థతకు, చంద్రబాబు అనుభవం, ముందు చూపునకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని ధీమా వ్యక్తం చేశారు.

## పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు తప్పనిసరిగా పంపాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు విధిగా పంపించాలని సమగ్ర శిక్ష అభియాన్ అకడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.రమేష్ అన్నారు. మంగళవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునాది అభ్యసన సంఖ్యాశాస్త్రంపై తల్లిదండ్రులకు నిర్వహించిన శిక్షణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫౌండేషన్ లిటరసి అండ్ హ్యూమరసి కార్యక్రమంలో భాగంగా ఈతముక్కలలోని మండల పరిషత్ హెచ్డబ్ల్యూ పాఠశాలలో పునాది అభ్యసన, సంఖ్యాశాస్త్రం మీద తల్లిదండ్రులు విద్యార్థులతో జరిగిన ఇంట్రాక్ట్ కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరు వారి పిల్లలను ఖచ్చితంగా పాఠశాలకు పంపించాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈతముక్కల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య, మండల విద్యాశాఖ అధికారి 2, పద్మావతి పాల్గొన్నారు.

## ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు పంచాయతీ లోని లక్ష్మక్క పల్లి గ్రామంలో ని మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధానోపాధ్యాయుడు కసెట్టి జగన్ బాబు, ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సుకుర్‌లు తిలక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు కస్సెట్టి జగన్ మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ జాతీయ ఉద్యమ పితామహుడుగా పేరుపొందడన్నారు. జాతీయోద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించిన మహానాయకుడుగాపేరుపొందారన్నారు. ఉద్యమంలో దేశ ప్రజలందరినీ పాల్గొనేందుకు అనేక రకాలుగా ఉత్సాహాన్ని నెలకొల్పారన్నారు. ఈయనకు లోకమాన్య అనే బిరుదు లభించిందన్నారు. ఈయన జాతియోద్యమంలో చూపిన తెగువ నేటి సమాజానికి స్ఫూర్తిదాతగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్సల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను సద్వినియోగం చేసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్ : క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న 104 వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసికోవాలని 104 జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ధూళిపూడి పీహెచ్‌సి పరిధిలోని వెలమవారిపాలెంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషన్ 104 మెడికల్ క్యాంపును జిల్లా వైద్యాధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. 104 సిబ్బంది రోగులకు అందజేస్తున్న సేవలను గూర్చి క్యాంపుకు హాజరైన రోగులనే అడిగి తెలిసికున్నారు. తనిఖీలో భాగంగా డాక్టర్ ప్రవీణ్‌తోపాటు జిల్లా మేనేజరు నాగేశ్వరరావు క్యాంపులో ఎంతమంది రోగులు హాజరౌతున్నారో, వారికి ఎలాంటి పరీక్షలు చేసి వైద్య సేవలందిస్తున్నారో పరిశీలించారు. అనంతరం 104 వాహనంలోని అన్ని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందిని అడిగి తెలిసికొని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్‌కె నజీలాపర్వీన్, సిహెచ్‌ఓ ఎస్. బాబురావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపుపై హర్షం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల నిధులను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షణీయ మని గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ నుండి విడిపోయిన తరువాత రాజధాని లేని ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణం కోసం ఒకేసారి భారీ బడ్జెట్ను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు రుణపడి ఉంటారని ఉదయ్ శంకర్ అన్నారు. కేంద్రం సముచిత ఆలోచనతో అన్ని రంగాలకు బడ్జెట్ను అందించిందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతాంగానికి, యువతకు, చిరు వ్యాపారులకు, వివిధ రంగాలలో పనిచేయు ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. విభజన హామీలు రాజధాని అవసరాన్ని గుర్తించి ప్రత్యేక ఆర్థిక సాయం అందించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. విభిన్న ఏజెన్సీల సహకారంతో నిధులు సమకూర్చుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జీవన నాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు జల కళ రాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధిహామీ పథకం బకాయిలు వెంటనే మంజూరు చేయాలని మంగళవారం సిపియం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం, సచివాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపియం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చి నిధులు మంజూరు చేయకుండా చేస్తున్నట్లు అదేవిధంగా గత 12వారాలుగా చేసిన పనులకు బకాయిలు చెల్లించలేదని అంతేకాకుండా ఉపాధిపనులు చేపట్టకుండా కూలీలను ఇబ్బందులు గురిచేస్తున్నట్లు వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, యం.రత్నారెడ్డి, సంగిశెట్టి కిషోర్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# యువత తొందరపాటు చర్యలకు తావివ్వకూడదు

**వరికూటి గౌతమ్**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కట్టుపల్లి సుధాకర్ బాబు మరణం ఆ కుటుంబానికి తీరని లోటని వేమూరు వైఎస్‌ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తనయుడు యువ నాయకులు వరికూటి గౌతమ్ అన్నారు. భట్టిప్రోలు మండల పరిధిలోని దాసరిపాలెం గ్రామని కి చెందిన కట్టుపల్లి చంటి కుమారుడు కట్టుపల్లి సుధాకర్ బాబు(27) హైదరాబాదులో కరెంటు పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తూన్న క్రమంలో ప్రేమ పేరుతో తనని ఎవరో మోసం చేశారని శనివారం హైదరాబాదులో ఉరివేసుకొని చనిపోవడంతో సుధాకర్ మృతదేహాన్ని సొంత గ్రామం అయిన దాసరిపాలెంకు తీసుకురాగా,విషయం తెలుసుకున్న వేమూరు నియోజ కవర్గ వైఎస్‌ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు తనయుడు వరికూటి గౌతమ్ మంగళవారం దాసరిపాలెం గ్రామంలో సుధాకర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సుధరకర్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని మృతుడు సుధాకర్ తల్లిదండ్రులు మతిస్థిమితం లేని వారని కుమారుడు చనిపోయిన సంగతి కూడా తెలియని వారి దయనీయ పరిస్థితి తనను కలచివేచిందని వరికూటి గౌతమ్ అన్నారు.కుమారుడి మరణంతో వారి ఆలనా పాలన దిక్కుతోచని స్థితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులతో చర్చించి సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.యువత సరైన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలని తొందరపాటు చర్యలు తీసుకుని కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి మనోవేదనకు గురి చేయకూడదని తెలిపారు.సుధాకర్ అంతిమయాత్రలో వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం: ఎంటీ బాలపాప



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రకృతి సంపదగా ఉన్న ఆకులు, అలములతో పంటలను ఆశించు చీడపీడల నివారణకు ప్రకృతి వ్యవసాయం ఎంతగానో దోహదం చేస్తుందని ఎంటీ బాలపాప తెలిపారు.మంగళవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు క్లస్టర్ పరిధిలోని చింత మోటు గ్రామంలో ఎన్ పి ఎం షాపు నందు మంగళవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలను ఆశించే పురుగులను సామూహికంగా నశింప చేసేందుకు దశపర్ణి కషాయం తయారు చేశారు. దశపర్ణి కషాయం తయారు చేయుటకు గాను పచ్చిమిరపకాయలు, వెల్లుల్లి,అల్లం,ఆవు మూత్రం,ఆవు పేడ, వేపాకులు, జిల్లేడు ఆకులు గానుగ ఆకులు,ఉమ్మెత్త ఆకులు, ఆకులు, బొప్పాయి ఆకులు,ఆముదపు ఆకులు,మొదలగు 11 రకాల ఆకులతో 100 లీటర్ల దశపరిని కషాయాన్ని తయారు చేయ డం జరిగింది.ఈ సందర్భంగా బాలపాప మాట్లాడుతూ చిం తమోటు గ్రామంలోని ఎన్ పి ఎం షాపు నందు పంటలు ఎదుగుదలకు పురుగుల నివారణ కొరకు తెగుళ్ల నివారణ కొరకు చాప బెల్లం ద్రావణం,దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం, కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం,అగ్నిస్త్రం మొదల గు కషాయాలు అందుబాటులో ఉన్నాయని రైతుల ఉదరూ వినియోగించుకు ని రైతులను అధిక దిగుబడులు పొందాల ని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్ 2 సునీత,ఐ సి ఆర్ పి ఎస్ లు చందో లు సుశీల,పరిశ ప్రసన్న,రేవతి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వర సర్వే చేపట్టిన పట్టణ వైద్యాధికారి డాక్టర్ షరీఫ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు జ్వరాలు విజృంభనను నివారించేందుకు స్థానిక అర్బన్ కాలనీలో ఎస్‌టి కాలనీలో దోమల నివారణ చర్యలను గిద్దలూరు పట్టణ వైద్యాధికారి స్వయంగా పర్యవేక్షించారు. కాలనీవాసుల ఆరోగ్య పరిస్థితి, తాగునీటి నాణ్యతను పరిశీలించారు. వర్షపు నీరు నిలవ ఉన్న చోట దోమల నివారణ మందులు, స్ప్రే వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సకాలంలో సరైన నివారణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షపు నీరును, ఇంట్లో నీటిని ఎక్కువగా నిలువ ఉండకుండా చేయాలని చేతులు ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులను నివారించవచ్చని జ్వరాల పట్ల అజాగ్రత్త వహించవద్దని డయేరియా నుంచి కూడా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చికున్‌గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువని ప్రజలు సురక్షితంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. పట్టణంలో ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చిన ముందుగా గిద్దలూరు పట్టణ వైద్య అధికారులు డా.షరీఫ్, డా.భార్గవ్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుధారాణి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిక్షా కార్మికులకు రైన్ కోర్ట్స్ పంపిణీ చేసిన ఎన్ ఆర్ ఐ



రేపల్లే, మేజర్‌న్యూస్: రిక్షా కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి సహాయం అందించడానికి ముందు కు వచ్చిన ఎన్నారై పరుచూరి శ్రీనాథ్ కు రిక్షా కార్మికులు రుణపడి ఉంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిక్కాల మణి లాల్ అన్నారు. మంగ ళవారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో రిక్షాకార్మి కులకు ఎన్‌ఆర్‌ఐ పరుచూరి శ్రీనాథ్ వర్షం సమ యంలో ఇబ్బంది పడి ఉపాధికోల్పోకుండా కార్మి కులకు రెయిన్ కోట్స్ పంపిణీచేశారు. రేపల్లె రైల్వే స్టేషన్ రిక్షా స్టాండ్ పరిధిలో 25మంది రిక్షాకార్మి కులకు రెయన్ కోట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భగా దాత పరుచూరి శ్రీనాథ్ సిఐటియు బాపట్ల జిల్లాఅధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కష్టపడి రిక్షాకార్మికులకు జీవనం గడుపుతునా పేదలు వర్షాకాలం సమయంలో వర్షంవల్ల ఉపాధి కోల్పోకుండా రెయన్ కోట్స్ ఉపయోగపడ తాయని అన్నారు. అందరూ ఐక్యంగా కలిసిఉండాలని, మంచి ఆరోగ్యం ఉంటే అదే పెద్ద సపంద అని పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రేపల్లె పట్టణ అధ్యక్షులు జె.ధర్మరాజు,రిక్షా వర్కర్ యూనియన్ నాయకులు ఎం వెంకటేశ్వరరావు పద్మావతి రాంబాబు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి ఇక మహర్ధశ



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: బిజెపి మండల కన్వీనర్ సురవరం గడ్డి వీరారెడ్డి మాట్లాడుతూ 15వేల కోట్లు అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయిం చడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని సాకారం అవుతుంది అని సురవరం గడ్డి వీరారెడ్డిఅన్నారు. కొత్తగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి ఇవ్వని రీతిలో నిధులు కేటాయించడం డబల్ ఇంజన్ సర్కార్ ద్వారానే సాధ్యం అయ్యింది అన్నారు. భవిష్యత్తులో అమరావతికి ఇంకా నిధులు కేటాయి స్తామని చెప్పడం ద్వారా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూల దృక్ప ధం చూపారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి పెద్ద పీట వెయ్యడం ద్వారా ప్రధాని మోడీ గతంలో ఇచ్చిన వాగ్దానా లు నెరవేర్చి నట్టయ్యింది అని అన్నారు. రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రులకి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా వెనుక బడిన జిల్లాలకి నిధులు కేటాయించడం హర్ష దాయకం అన్నారు.

**పోలవరం జీవనాడి**

పోలవరం మోడీ వరం అని జగన్ హయాంలో పడకేసిన పోలవరం పను లు ఇక శరవేగంగా చేయటానికి కావా ల్సిన సంపూర్ణ సహకారం ఇవ్వడానికి కేంద్రం మరింత తోడ్పాటు అందిం చడం శుభ పరిణామం అన్నారు. రాబో యే ఐదేళ్లలో లక్షలాది కోట్ల నిధులు ఆంధ్రప్రదేశ్‌కి రానున్నాయి అని అన్నా రు. ఆంధ్రప్రదేశ్‌కి లక్షాలది ఇళ్ళు కేటా యించడం ద్వారా పేదల ఇళ్లకు తగు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. ముద్రా పథకం క్రింద 20లక్షల వరకూ ఋణ సదుపాయం కలిపించడం ద్వా రా బడుగుల కు మేలు జరుగు తుంది అన్నారు. విదేశీ విద్య కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా బడుగు విద్యార్థులకు విదేశాలకు వెళ్లి చదువుకొనే అవకాశం కల్గింది అన్నారు. రైతులకు, మహి ళలకు పెద్ద పీట వేయడం యంయస్ యంఇలకు ప్రాధాన్యత ఇవ్వడం పారిశ్రామిక రంగంకి పెద్ద పీట వెయ్య డం ముదావహం అన్నారు. ఇండస్ట్రి యల్ కారిడార్స్ అభివృద్ధి చేస్తాననడం చాలా ఉపయోగం అన్నారు. ఆంధ్రప్ర దేశ్ యువత ఉపాధికి కేంద్రం ప్రాధాన్యత ఇచ్చింది అన్నారు.

## 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ తెలుగు మహాసభల (1975) స్వర్ణోత్సవాల సందర్భంగా 2024 డిసెంబరు 28, 29 తేదీలలో విజయవాడ కొత్తపేట కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు జరగనున్నాయని, ఉభయ రాష్ట్రాలు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను, సాహితీ ప్రముఖులందరినీ తప్పక పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణచంద్‌లు ఒక ప్రకటనలో వెల్లడించినట్లు సహ నిర్వాహకులు డాక్టర్ నూనె అంకమ్మరావు, తేళ్ళ అరుణలు పేర్కొన్నారు. ఈ మహాస భలలో వివిధ అంశాలపై ప్రసంగాలు, సదస్సు లు, కవిసమ్మేళనాలు, ఎంపిక చేసిన 100 మంది యు వకవు లతో 'ఆలపిస్తాం హాయిగా' ప్రత్యేక కవితావైభవ సభ, ఎన్నో ఇతర సాహితీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ రాయుళ్ల కోసం వేట

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి, చోరికి పాల్పడుతున్న దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాన్స్కో విజిలెన్స్ సీఐ బిటీ నాయక్, దర్శి ఈఈ అబ్దుల్ కరీంలు తెలిపారు. మండలంలోని తురకపాలెంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఒకే సారి నాలుగు చోరీకి గురికావటంతో స్పందించిన అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం తాళ్లూరు విద్యుత్ సబ్ స్టేషన్లో ఏర్పాటు చేసి విలేకరులు సమావేశంలో ట్రాన్స్కో విజిలెన్స్ సీఐ బిటీ నాయక్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో తరచుగా ఉమ్మడి ప్రకాశంజిల్లాలో తాళ్లూరు, ముండ్లమూరు, అద్దంకి, బల్లికురువ, జె.పంగులూరు మండలాలలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నారని అన్నారు. తక్షణమే స్పందించిన ట్రాన్స్కో చీఫ్ విజిలెన్స్ అధికారి లావణ్య లక్ష్మి ఆదేశాల మేరకు ఒంగోలు ఎస్ఈ సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు పాత నేరస్తులపై నిఘా ఉంచినట్లు చెప్పారు. పాత విద్యుత్ వస్తువుల కొనుగోలు చేసే వారి పట్ల కూడ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అటువంటి వారి ఏవైనా పాత వస్తువులు అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.



పొలాల పరిసరాలలో ఎవరైనా పరిచయం లేని వ్యక్తులు సంచరిస్తుంటే తక్షణమే స్థానిక పోలీసులు, విద్యుత్ శాఖా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడీకె పిచ్చయ్య, ఎఈ వీర బ్రహ్మం, ఎస్సై విజయకుమార్, ఎఎస్సై మోహనరావు, ఎల్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం నిర్మాణంకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతన మున్సిపల్ ఆఫీస్ కోసం స్థలంను ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. దర్శి పట్టణం, కురిచేడు రోడ్డులోని ఆర్.డబ్ల్యూ.ఎస్ ప్రాంగణంలో మున్సిపల్ ఆఫీస్ కోసం స్థలం గురించి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ జాన్ ఏరివిన్, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని పబ్లిక్ టాయిలెట్స్

కంభం, మేజర్‌న్యూస్: కంభం నిత్యం రద్దీగా ఉండే కందులాపురం కూడలిలో హైవేకి ఆనుకుని సచివాలయం పక్కనే నిర్మించి ప్రారంభించకుండా వదిలేసిన పబ్లిక్ టాయిలెట్సను వెంటనే వినియోగంలోకి తీసుకుని వస్తే ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. కందులాపురం కూడలిలో కళాశాలలో పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు అధికంగా ఉన్నాయి. హైదరాబాద్ బెంగళూరు విజయవాడ నుంచి బస్సుల్లో వచ్చే ప్రయాణికులు తెల్లవారుజామున ఈ ప్రాంతంలోనే బస్సులు దిగుతూ ఉంటారు. రైళ్లలో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు కూడా ఈ ప్రాంతంలో ఎక్కువ శాతంగా వస్తూ ఉంటారు. కందులాపురం కూడాలిలో నుంచి ఆటోలలో వేరే వేరే




ప్రాంతాలకు వెళ్లేవారు ఇక్కడ నుండి వెళ్తూ ఉంటారు అందరికీ ఎంతో ఉపయోగపడే వాటిని అధికారులు పట్టించుకోవడంలో విఫలమయ్యారని అక్కడి స్థానిక ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఎంతోమందికి ఉపయోగపడే పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

# వరి,సజ్జ,కంది,ప్రత్తి పొలాలను పరిశీలించిన ఆత్మా పిడి

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని అయ్యపరాజుపాలెం, ఓబచెత్తపాలెం గ్రామాల్లోని వరి, సజ్జ, కంది, ప్రత్తి పొలాలను ఆత్మా ప్రాజెక్టు డెరెక్టరు కె.అన్నపూర్ణ పరిశీలించారు. వరి 30 నుండి 60 రోజుల వయస్సు పైరులో పొటాష్, పోషక లోపాన్ని గమనించి ఎకరానికి 15 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్‌ను నాటే సమయంలోను, మరొక 15 కిలోల చిరుపొట్ట దశలో వేసినట్లయితే పంటకు రోగ నిరోధక శక్తి పెరిగి నాణ్యమైన దిగుబడ పొందవచ్చునని ఆత్మా పి.డి.కె.అన్నపూర్ణ రైతులకు తెలియజేశారు. ఖరీఫ్ వరికి 32-34 కిలోల నత్రజని, 24 కిలోల



భాస్వరం, 16-24 కిలోల పొటాష్ అవసరం,రైతులు 20.20.0. 13 కాంప్లెక్స్ ఎరువు ఎక్కువుగా వాడుతున్నారని, కాంప్లెక్స్ ఎరువులకు బదులుగా సూటి ఎరువులై 74 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్, 26 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ రూపంలో గాని లేదా 56 కిలోల యూరియా, 52 కిలోల డిఎపి,26 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ రూపంలో వేయడం వలన ఖర్చు తగ్గడంతో పాటు సరైన ఎరువుల మోతాదును అందిచవచ్చునన్నారు. మొత్తం భాస్వరం ఎరువు, మూడోవంతు నత్రజని, సగం పొటాష్‌ను దుక్కిలో వేయవలెనని, మిగిలిన రెండు భాగాల నత్రజని ఒక భాగం దుబ్బు చేసే సమయంలో లోను, రెండవ భాగం చిరుపొట్ట దశలో పొటాష్‌తో కలిపి వేయాలన్నారు. కందిలో మకిల, సజ్జలో కాండం తొలుచు పురుగు నివారణకు వావిలాకు లేదా వేప కషాయం లేదా నీమస్త్రం పిచికారి వేయవలెననని, లేదా క్లోరిఫైరీఫాస్ 2.5మీ.లి మరియు వేప నూనె 5.మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల వ్యవసాయాదికారి డి.వి.భాస్కర్, వ్యవసాయాధికారులు ఏ.శైలజరాణి, వి.వి.శేషమ్మ, వి.ఏ.ఓ.లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.... పర్యావరణాన్ని కాపాడండి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ఆవరణలో ఫిజికల్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుతగా మొక్కలు నాటిన అనంతరం హెచ్ఎం ఎం.శ్రీదేవి మాట్లాడుతూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సొంత ఖర్చులతో ఫిజికల్ డి పాఠశాలలోని ఫిజికల్ డైరెక్టర్లు మొక్కలను కొని పాఠశాలలో నాటడం పట్ల వారికి అభినందనలు తెలిపారు. సుమారు 50 మొక్కల వరకు నాటడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు సాయి కిషోర్, ఫయాజ్, భాను ప్రతాప్, ఉపాధ్యాయ కార్యదర్శి హరిబాబు, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం-2లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాలలోని గ్రామ సచివాలయం-2 పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాసర్ రెడ్డి తెలియజేశారు. ఈ క్రమంలో మంగళవారం నుంచి ఈనెల 27 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఆధార్ తీసుకొనిపదేళ్లు దాటిన వారికి అప్డేట్ చేయడంతో పాటు ఇంటి అడ్రస్, వయసు, పేరు మార్పు, కొత్త ఆధార్ నమోదు వంటి సేవలు అందించనున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ సేవలు అందించనున్నారు. ఈ సదా అవకాశాన్నిమండలపరిధిలోని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఇంజనీరింగ్ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాల మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ యస్.కే రెహానా హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోటారు సైకిళ్లు నడిపే విద్యార్ధులంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. తద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందటమే కాకుండా, జరిమానాల బారిన పడకుండా కూడా దూరంగా ఉండొచ్చు అని అన్నారు. మారిన నూతన చట్టాల కనుగుణంగా హెల్మెట్ లేని వాహనదారులకు భారీగా జరిమానాలు విధిస్తారని తెలిపారు. డ్రింక్అండ్ డ్రైవింగు, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, రెక్లెస్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయుట తదితర అంశాల గురించి వివరించారు. వాటిపై విధించబోయే జరిమానాల గురించి విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.జగదీష్, చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్.సత్యనారాయణ,చీరాల మోటారు వాహనాల ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణా రెడ్డి,న్యాయ వాద సంఘ అధ్యక్షులు జి.రమేష్ బాబు,రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు ఏ.రాజా సాల్మన్, న్యాయవాది సిహెచ్ రామారావు,సోషల్ వర్కర్ అండ్ పియల్ వి.యస్.డి.మతీన్, ఈపురుపాలెం ఎస్సై యం.శివ కుమార్, కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తీరు హాస్యాస్పదం

**టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ మహ్మద్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాటలు, తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని టిడిపి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ మహ్మద్ ఎద్దేవా చేశాడు. అసెంబ్లీలో ప్రస్తుత ప్రభుత్వం గతములో జరిగిన అవినీతి గురించి లేవనెత్తితే సమాధానం చెప్పే దైర్యం లేక పారిపోయే దానికి దారులు వెతుకుంటూ, ఢిల్లీ కి వెళ్లి ధర్నా చేసే పరిస్థితికి వైస్సార్సీపీ పార్టీ నాయకులు వచ్చారు. మూడు రోజుల క్రితం వినుకొండకు చెందిన ఇద్దరు వైస్సార్సీపీకి చెందిన నాయకుల మధ్య గంజాయి గురించి జరిగిన హత్యను అడ్డం పెట్టుకొని, తెలుగుదేశం పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. అధికారంలో వున్నప్పుడు విచ్చల విడిగా భూ కబ్జాలు చేసి, నాసిరకం ఎరువులు తయారు చేసి రైతులను మోసం చేసి, ఇసుకను, సహజ వనరులను అడ్డంగా వైస్సార్సీపీ నాయకులు దోచేసిన, తెలుగుదేశం పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి, రాష్ట్ర అభివృద్ధిని, ప్రజలను గాలికి వదిలేసిలి నిన్నట్టి రోజున ప్రెస్ మీట్ పెట్టి, నేడు ఏదో జరిగిపోతాంది అని నీతులు చెప్తున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహనరెడ్డి మీరు ఎంత మొత్తుకున్నా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రకాశం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ అన్నారు.

# బడ్జెట్‌తో సామాన్యుడికి ఒరిగిందేమి లేదు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన బడ్జెట్లో పాత ఆదాయ పన్ను స్లాబులు మార్చకపోవడం సామాన్య వేతన జీవులకు తీవ్ర నిరాశ కలిగించేటటువంటి అంశం అని ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ అన్నారు. పెరిగిన ధరలు, ప్రస్తుత ద్రవ్యోల్బణమును దృష్టిలో ఉంచుకొని పాత పన్ను విధానంలో మార్పులు చేసి ఉంటే మధ్యతరగతి వర్గాలకు, సామాన్య వేతన జీవులకు మేలు చేకూరేది. నూతన పన్ను విధానంలో 7 లక్షల ఆదాయం వరకు ఉండే వారికి ఇచ్చే రిబేటును, పాత పన్ను విధానంలో ఉండే వారికి కూడా వర్తింప చేసి ఉండాల్సింది. సేవింగ్స్ పరిమితిని కనీసం 2.5 లక్షలకు పెంచి ఉంటే పొదుపు చేసుకోవడానికి ప్రోత్సాహం ఉండేది. 8 లక్షల వరకు పన్నుమినహాయింపు ఇచ్చి ఉంటే బాగుండేది. ప్రామాణిక తగ్గింపును 50 వేల నుండి 75 వేలకు పెంచడం కొంతమేర ఉపయోగకరం అయినప్పటికీ, ప్రస్తుతం జీవన వ్యయం బాగా పెరిగినందున, 1 లక్ష రూపాయలకు పెంచి ఉంటే బాగుండేది. అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్ల కేటాయింపు, పోలవరం ప్రాజెక్ట్ త్వరగా పూర్తిచేయాలనే లక్ష్యం, పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందించటం, విశాఖ-చెన్నై కారిడారు ఏర్పాటు వంటివి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి మేలు చేసేవి అయినప్పటికీ రాష్ట్ర విభజన వల్ల ఏర్పడ్డ లోటు బడ్జెట్ పూడ్చడానికి, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి విభజన చట్టం ప్రకారం ప్రత్యేక హోదా ప్రకటించి ఉండాల్సింది ఉద్యోగులందరూ కోరుకునే విధంగా ఆర్థిక భద్రత కలిగించడానికి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానము ప్రకటించి ఉండాల్సింది.

## ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఉద్యోగులుగా ప్రజలకు సేవ చేయడమే మన బాధ్యతని, సచివాలయాలకు పనుల కొరకు వచ్చిన రైతులకు వెంటనే పనులు చేసి పంపాలని ఎంపీడీవో ఆర్.జనార్ధన్ ఉద్యోగులకు సూచించారు. మండలంలోని పెద్ద ఉల్లగల్లు, వేముల గ్రామాల్లోని సచివాలయాలను ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ గ్రామాల్లో పనిచేస్తున్న ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కోసం వచ్చిన ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వ వారు నిర్ణయించిన ప్రకారం వారి వద్ద నుండి నగదు తీసుకొని ఆధార్ నమోదు కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి సమయానికి సచివాలయంకు వచ్చి వారి విధులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆధార్ కేంద్రం డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు.

## ఆధార్ నమోదు పనిచేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం సచివాలయం ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రం గత కొన్నినెలలుగా పనిచేయక మండల ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 23గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు నలభై గ్రామాల ప్రజలకు స్థానిక సచివాలయంలో ఆధార్ నమోదు సవరణలకు గతం ఆధార్ కేంద్రం ఏర్పాటుచేయగా గత కొన్నినెలలుగా పనిచేయక పోవడం సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తెలపకుండా స్థానిక అధికారులు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలకు ఆధార్ నమోదుకు సుమారు 20కిలోమీటర్ల దూరంలో గల పామూరు వెళ్ళవలసి వస్తున్నట్లు ఆధార్ నమోదు కేంద్రం పనిచేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులను వివరణ అడగ్గా ఆధార్ నమోదు కంప్యూటర్ మూడునెలల నుండి పనిచేయడం లేదని అధికారులకు తెలిపినట్లు వివరించారు.

## సీజనల్ వ్యాధులపై కార్యదర్శులతో ఎంపీడీవో సమావేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి ఎంవిఎస్ శర్మ మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులైన డయేరియా డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, మండలంలో ప్రతి పంచాయతీ నందు ముందస్తు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, దోమలు వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండల ఆరోగ్య సిబ్బంది కూడా సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, దోమల నివారణకు తగు చర్యలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి పంచాయతీకి తనిఖీ నిమిత్తం నేను రావడం జరుగుతుందని, లోపాలు కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# కార్మికుల సమస్యను వెంటనే పరిష్కరించాలి: డీపీఓ





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు గ్రామపంచాయతీలో నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి మంగళవారం జిల్లా పంచా యతీ అధికారి ఉషారాణి పంచాయతీ కార్యాలయానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యను ఇన్ని నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఉండటం చాలా బాధాకరమని వెంటనే వారి సమస్యను పరిష్కరించి వారికి కావలసిన నిత్యవసరాలను వెంటనే ఇప్పించాలని సిబ్బందికి, సర్పంచికి సూచించడం జరిగింది. డిపిఓ దృష్టికి స్థానిక నాయకులు అంజమ్మ, పులకుర్తి వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్ రెడ్డిలు స్థానిక గ్రామపంచాయతీ ద్వారా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను, అలాగే ప్రధానంగా గత 22 నెలలుగా వేతనాలు లేక చెత్తను, మురికి కాలులను శుభ్రపరిచే కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి వేతనాలు ఇవ్వకపోగా, స్థానికంగా గ్రామపంచాయతీలో అందు బాటులో ఉన్న నిధులను తమ ఇష్టానుసారంగా వాడు కుంటున్నారని ఆమె దృష్టికి తీసుకురాగా, వాటన్నిటి గురించి పూర్తి రికార్డులు పరిశీలించి సంబంధిత అధికారులపై తప్పక చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. స్థానికంగా ఉన్న ఎంపీడీవో, ఇఓఆర్డీలు చొరవ తీసుకొని వెంటనే సెలవుపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శిని విధుల్లో చేరేలా చేసి ఒకవేళ విధుల్లో చేరకపోతే తనకు వెంటనే నివేదిక పంపించినట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని హెచ్చరించారు. ప్రస్తుతం సరైన నిధులు లభ్యం లేకపోతే వెంటనే స్థానిక సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పది నెలలకు సరిపోయేలా వారికి వేతనాలను అందించి నిధులు సమకూరిన తర్వాత వాటిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని క్లాప్ మిత్రా లు తమకు వేతనాలు గత 30 నెలలుగా అందడం లేదని ఆమె దృష్టికి అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. స్థానిక ఇస్లాంపేట కు చెందిన స్థానిక సమస్యలను మరియు కార్మికులు ధర్నాకు దిగడం వల్ల నీళ్ల పంపిణీ కూడా జరగలేదని ఆమె దృష్టికి తీసుకురావడం జరి గింది. అయితే జిల్లా పంచాయతీ అధికారి గ్రామపంచాయతీ కార్యాలయంకు వచ్చి ఇన్ని చర్చలు జరిపిన తమకు స్పష్టమైన హామీ ఇవ్వలేకపో యారని వేతనాలు ఎప్పటికి అందుతాయోఅని కార్మికు లు వాపోవటం విశేషం. కార్యక్రమంలో డిఎల్డీవో సాయి కుమార్, ఎంపీడీవో నరసింహారావు, ఈవోఆర్‌డి ఆదాం షఫీ, సీనియర్ సహాయకులు రాధాకృష్ణ, సర్పంచ్ శశికళ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ బాలుర వసతి గృహంలో వైద్య పరీక్షలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సంజీవ రావు పేట గ్రామంలో గల బీసీ బాలుర వసతి గృహంలో సంజీవ రావు పేట ప్రాథమిక వైద్యాధికారిని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమయ వసతి గృహంలోని బాలుర ఆరోగ్య వివరాలను వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ సుమయ మాట్లాడుతూ వ్యాధుల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పరిశుభ్రతను పాటించాలని చేతులను ప్రతిరోజు పరిశుభ్రంగా కడుకోవాలని ముఖ్యంగా దోమలపై అప్రమ త్తంగా ఉండాలని దోమల వ్యాప్తి నివారణకు జాగ్రత్తలు పరిశుభ్రత ఏకైక మార్గమని కాబట్టి విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు వ్యాధుల బారిన పడిన పుడు వెంటనే స్థానిక ఏఎన్ఎంలు, ఆశాలు సహకా రంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వైద్య



పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం హెచ్ఇఓ బాదరయ్య, ఏఎన్ఎం లక్ష్మి, ఆశాలు హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా వర్ధంతి సభకు కడియాల లలిత్ సాగర్‌కు ఆహ్వానం

దర్శి, మేజర్‌న్యూస్: ఈనెల 24వ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగునున్న కవి కోకిల, కవి సామ్రాట్, పద్మభూషణ్ కీ.శే గుర్రం జాషువా 53వ వర్ధంతి సభకు దర్శి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలితా సాగర్ ఆహ్వానించారు. నియోజకవర్గంలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల మీద రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, నవ్యాంధ్ర మాదిగ, చర్మకారులు, డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అంబేద్కర్ సామాజిక భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరగా అందుకు లలిత్ సాగర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే స్థల పరిశీలన చేయించి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు మా వంతు కృషి



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు రాచపూడి మోషే, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు గోళ్ళపాటి మార్కు మాదిగ, దళిత నాయకులు రేపూడి యోహాన్, తాళ్లూరి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.





# హాస్టళ్లను సందర్శించిన తాసిల్దార్ మల్లిఖార్జున నాయుడు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్లను మంగళవారం స్థానిక తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్లోని స్థితి గతులను, విద్యార్థులు హాజరును పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎస్సి హాస్టల్ వద్ద 119 మంది విద్యార్థులుకు వారికి సరిపడేలా టాయిలెట్స్ లేవని, అలాగే హాస్టల్ వెలుపట డ్రైనేజీని పంచాయతీ సిబ్బంది శుభ్రపరచకపోవటం, ఆ డ్రైనేజీ వాటర్ ఎటు పోయే పరిస్థితి లేకపోవడంతో మురుగునీరు అక్కడే చేరి దుర్వాసనతో దోమలు సంచారం చేస్తున్నాయని తెలియజేశారు. అలాగే బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు వసతులు సంతృప్తికరంగానే ఉన్నాయని తెలియజేశారు. అనంతరం హాస్టల్లో సందర్శించి వాటికి సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్‌కు పంపడం జరిగిందని తెలియజేశారు. అలాగే హాస్టల్ వార్డన్లకు విద్యార్థుల పట్ల శ్రద్ధగా ఉండి, వారిని జాగ్రత్తగా చూసుకొని ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సిబ్బంది, విద్యార్థులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడి సెంటర్ నుంచి అంగన్కావాడీ కార్యకర్తలు ఆయాల ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం బస్టాండ్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంగన్వాడి సూపర్వైజర్ కృపావరం పాల్గొని మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల చిన్నపిల్లలు వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని అలాగే పరిసరాల పరిశుభ్రత బ్లీచింగ్ చల్లడం వలన డెంగు మలేరియా వ్యాధులనుంచి నివారించవచ్చని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగంలో కౌలు రైతులకు ప్రభుత్వం పెద్దపీట

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో రైతుసేవ కేంద్రంలో రెవిన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంటసాగు హక్కు పత్రం సిసిఆర్‌సి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం వ్యవసాయ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి పార్టీ రైతులకు ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ గెలిచిన నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏపీకి ప్రత్యేక నిధులు ఇచ్చి సహకరించడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కొంగల వీటి కిషోర్ కుమార్ రెడ్డి, అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు మంజూరైన రైతులకు పండ్ల తోటలో పెంపకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ కోర్స్ డైరెక్టర్ రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పండ్ల తోటలో అంతర్గత పంటలు వేసుకోవచ్చని అన్నారు. సకాలంలో పంటలు వేసుకొని వాటికి ఎలాంటి తెగుళ్లు సోకకుండా ముందుతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ రాజేష్, ఎంపీడీవో బి చంద్రశేఖర రావు, ఏపీవో చిన్న కొండయ్య, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పెద్దయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలిలోని బీసీ, ఎస్సీ హాస్టల్స్ ను మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తహసిల్దార్ మహమ్మద్ జియా లు మంగళవారం తనిఖీ చేసారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్ సిబ్బందిని అప్రమత్తం గా ఉండాలని,విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గది శుభ్రంగా ఉండాలని విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలంటూ హాస్టల్ సిబ్బందికి పలు సూచనల మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తాసిల్దార్ మహమ్మద్ జియాలు చేశారు.హాస్టల్స్ లో గదులు శుభ్రంగా ఉండాలంటూ విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యాలు గురికాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతిరావుకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల ఏ సమస్య వచ్చినా మేమున్నామంటున్నా తాసిల్దార్ మహమ్మద్ జియా మరియు కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్ఫారం సిట్ పేలిపోవడంతో నిలిచిపోయిన విద్యుత్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యుత్ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్ఫారం సిటీ పేలిపోవడంతో మంగళవారం మధ్యాహ్నం నుండి పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినది. గుడిపాడు కొనగానివారిపాలెం, సంతనూతలపాడు, చంద్రపాలెం ఇండస్ట్రీ ఫీడర్ తదితర వాడల్లో విద్యుత్ సరఫరా కు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6.30 నిమిషాల వరకు ఆటంకం ఏర్పడినది. మండల ఇన్చార్జి విద్యుత్ ఏఈ టి.సంతోష్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది పేలిన ట్రాన్స్ఫార్ట్ సిటీకి మరమ్మతులు చేపట్టారు. మంగళవారం సాయంత్రం 6 గంటల 30 నిమిషాలు తదుపరి ఆయా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ పునరుద్ధరించారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పట్ల హర్షం



కొనకనమీట్ల ,మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ ప్రవేశపెట్టటము పట్ల గొట్లగట్టు సర్పంచ్ , మార్కాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెరికె సుఖ దేవ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపు కృషిచేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి మరియు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డిలకు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మతంగా ఉండాలి

## ఉప్పలపాడు పీ హెచ్ సి వైద్య అధికారి శరత్





పొదిలి,మేజర్ న్యూస్ :సీజన్లు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్ శరత్ అన్నారు. పొదిలి మున్సిపల్ ఆఫీస్ నందు సీజనల్ వ్యాధులు గురించి మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల గురించి మరియు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా,బోదకాలు, మెదడు వాపు వ్యాధి రాకుండా తీసుకొని వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఏఎన్ఎం లకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన క లి గించారు. అనంతరంర్యాలీ నిర్వహించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణ,ఏఎన్ఎంలు విజయ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులపై విచారణ చేపట్టాలి

- మాజీ సీఎం జగన్ ప్రచార్భాటానికే నాడు నేడు
- వైసీపీ నేతలే కాంట్రాక్టర్ల అవతారం
- వైసీపీ నేతల ఆదాయ వనరు
- ఐదేళ్లు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం
- ఆర్థిక నష్టం పై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి
- పిట్టకథలు బుర్రకథలతో బుగ్గన కాలయాపన
- అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, మేజర్‌న్యూస్: గత వైసిపి ప్రభుత్వం లో చేపట్టిన నాడు నేడు పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని, యువ నేత మంత్రి నారా లోకేష్ విద్యా శాఖను ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పథకాన్ని నాడు నేడు పథకాన్ని ప్రచారార్భటానికి వాడుకున్నారని ధ్వజమెత్తారు. పేదల కోసం ఈ ప్రాజెక్టును రూపొందించామని గొప్పలు చెప్పారని మండిపడ్డారు. వాస్తవానికి ఈ పథకానికి 2014 -2019 మధ్య ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు అన్ని వసతులతో కూడిన పాఠశాలలో చదువుకోవాలని ముఖ్యంగా పేద బడుగు బలహీన ముస్లిం మైనారిటీల పిల్లలు చదువుకునే పాఠశాలల్లో అన్ని వసతులు ఉండాలని ( హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా 4800 కోట్ల రూపాయలతో వెచ్చించి అన్ని పాఠశాలల్లో పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. ఇందుకోసం పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు అధికారులను భాగస్వామ్యం చేసి పనులు చేసేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో పనులు జరుగుతున్న సమయంలో 2019లో ప్రభుత్వం మారింది. తర్వాత ఏ సభలో జగన్మోహన్ రెడ్డి చాలా ప్రగల్భాలు పలికారు,మూడేళ్లలో రాష్ట్రంలో ఉన్న పాఠశాలలన్నీ పరిస్థితులను మారుస్తామని చెప్పి.. ఈ పథకాన్ని నాడు నేడు అని పేరు పెట్టి ఆదాయ వనరుగా మార్చుకున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు అందవలసిన వస్తువుల్లో కూడా కక్కుర్తి పడి సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ సిస్టం ద్వారా అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ రకంగా డబ్బులు సంపాదిస్తూ అక్కడ పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులను పనులకు బాధ్యులు చేస్తూ వారితో ఇలాంటి పనులన్నీ చేయించి వారిని మానసికంగా వేధించారన్నారు. తల్లిదండ్రులను ఎక్కడ ఇన్వాల్వ్ చేయకుండా వైఎస్ఆర్సిపి నేతలను కాంట్రాక్టర్ అవతార మెత్తేలా తయారు చేశారన్నారు. ఒక పవిత్రంగా జరగాల్సిన కార్యక్రమాన్ని డబ్బు ఆశకు కక్కుర్తి పడి బలి చేశారని అందుకే ఆ కార్యక్రమం సక్సెస్ కాలేదన్నారు. నియోజకవర్గంలో పాటు ఇతర ప్రాంతాల్లో నిధులు వెచ్చించి బాగు చేశారో ఆ పాఠశాలను తర్వాత ఏడాది ఆ పాఠశాలను రద్దు చేశారన్నారు ఇది చాలా దుర్మార్గమని కేవలం అడ్డగోలు డబ్బులు సంపాదించడం కోసమే పథకాన్ని వాడారని ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. యువనేత మంత్రివర్యులు లోకేష్ 226 రోజులు 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసి రాష్ట్రంలోని అన్ని సమస్యలను సమగ్రంగా అవగాహన చేసుకుని ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆశాక మంత్రిగా ఉన్న ఆయన విద్యాశాఖను ప్రక్షాళన చేసి మంచి వ్యవస్థను నిర్మాణం చేసే దానికి పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానన్నారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి మెరుగైన వసతులను కల్పించి మెరుగైన విద్యను అందించేలా మహా యజ్ఞానికి ఆనాడు చంద్రబాబు మొదలుపెట్టారని, ఈనాడు లోకేష్ బాబు పూర్తి చేయాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**ఐదేళ్లు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం...**

జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ గత ప్రభుత్వంలో పిఎసి చైర్మన్గా ఆ ప్రభుత్వాన్ని మూడు చెరువుల నీళ్లు తాపిస్తూ... అక్రమాలు అన్యాలను నిలదీస్తూ గళ మెత్తారని కితాబిచ్చారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ... రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి పై స్పష్టమైన అవగాహన ఉందని,సీఎం చంద్రబాబు సూచనలతో ఆర్థిక శాఖను ప్రక్షాళన చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఖజానాను జగన్మోహన్ రెడ్డి సొంత జేబు సంస్థల వాడుకున్నారన్నారు. ఆయన సూట్ కేస్ కంపెనీలు రకరకాలుగా అవినీతికి పాల్పడ్డారో ఆ రకంగా ప్రభుత్వ ఖజానాను వాడుకున్నారని పేర్కొన్నారు. గతంలో ఒక పారదర్శకమైన సిఎఫ్ఎంఎస్ సిస్టం ద్వారా నడిచేదని కానీ జగన్మోహన్ రెడ్డి ఆఫ్ లైన్ విధానంలో ఆయన చెప్పు చేతల్లో కనుసన్నల్లో ఆయన కార్యదర్శి ఖజానా నిధులు కనుసన్నలో నడిచాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు వారిచ్చే నిధులను వాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. కానీ ఐదు సంవత్సరాలు చేతకాని ప్రభుత్వం బాధ్యత లేని ప్రభుత్వం దారుణంగా పాలన సాగించిందని, కేంద్రం అడక్కుండా ఇచ్చే నిధులను కూడా తెచ్చుకోలేని దుర్మార్గమైన పాలన రోజులను చూసామన్నారు. కేంద్ర ప్రభుత్వం 175 పథకాలకు పైగా రాష్ట్రాలలో అమలు చేసిందని దానిలో ఐదారు ప్రాధాన్యత గల పథకాలు ఉంటాయని, 70,80 పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఆప్షన్స్ అవసరాలు పనిచేస్తుంటాయని కానీ వీటిలో ఏ పథకాన్ని వాడుకోకుండా ఇంఫ్రాస్ట్రక్చర్ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్, డ్రింకింగ్ వాటర్, వ్యవసాయ , బడుగు బలహీన రైతాంగానికి ఉపయోగపడాల్సిన నిధులు, కేంద్రం అడక్కుండా ఇచ్చే నిధులను వాడుకోకపోవడం ద్వారా ప్రతి ఏడాది 20వేల కోట్ల రూపాయలు ఐదేళ్ల కు లక్ష కోట్లు రాష్ట్రం నష్టపోయిందన్నారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్రం మెడలవంచుతానని ప్రగల్భాలు పలికారన్నారు. ఇదే అసెంబ్లీలో గత ఆర్థిక మంత్రి బుగ్గన పిట్టకథలు బుర్రకథలతో కాలయాపన చేశారని రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. వారి కేసులు మాఫీ కోసం ఉన్న శ్రద్ధ కోర్టుల నుంచి తప్పించుకునే శ్రద్ధ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులను తెచ్చుకునే దానిలో లేదన్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించే బాధ్యత ఈ శాసనసభకుందన్నారు.జరిగిన తప్పులను సరిదిద్ది ఇంకా పెద్ద ఎత్తున గత ఐదేళ్లు కోల్పోయిన నిధులను సైతం మళ్లీ కేంద్రం నుంచి తెచ్చుకుని నేర్పరి తనం ఆర్థిక మంత్రి పయ్యావులకు ఉందన్నారు. ముఖ్యమంత్రి సైతం ఈ విషయంలో చొరవ తీసుకొని గతంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలన్నారు. ఐదేళ్లు జరిగిన ఆర్థిక విధ్వంసంపై శ్వేత పత్రం తో పాటు సభలో కూడా చర్చ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ప్రతిష్టకు సిద్ధమైన వెలిగండ్ల కోదండ రామాలయం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో వెలిగండ్ల కోదండ రామాల య దేవాలయము తిరుణాల ఆగస్టు 15, 16, 17 తేదీల్లో పున ప్రతిష్ట కార్యక్ర మం జరుగుతుందని గ్రామ పెద్దలు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రామాలయం గతంలో చిన్న స్లాబ్ గదిలో ఉన్నది. ప్రస్తుతం అక్కడ ఉన్న కీర్తిశేషులుచిట్టి వెంకటసుబ్బయ్య వారి సతీమణి వెంకటమ్మ వారి స్థలంలో దాతగా ఇవ్వటంతో గ్రామస్తులు చందా లు వేసుకొని సుమారు రూ.60 లక్షలు వసూలు చేసి రామాలయాన్ని పూర్తిగా తెలుపు రాయితో నిర్మించారు. ఈ నిర్మించిన వారు ఆర్లగడ్డ నుంచి తెల్లరా యి తీసుకొచ్చి ప్రతిష్టించారు ఆగస్టులో మూడు రోజులు ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామా ల వారు వేలాది మంది పాల్గొని రామా లయ ప్రతిష్టను తిలకించి తీర్థ ప్రసాదా లు అందుకోవాలని కమిటీ వారు తెలిపారు. ఆ మూడు రోజులు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని కమిటీ వారు తెలిపారు. మండలంలోని రామ భక్తులందరూ వచ్చి కార్యక్రమం విజయంతో చేయవ లసిందిగా కమిటీ వారు తెలిపారు. ఆగస్టు 18వ తేదీ గ్రామ నడిబొడ్లు బొడ్డు రాయి ప్రతిష్ట కార్యక్రమం జరు గుతుందని కూడా వారు తెలిపారు.

## రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు ప్రకటించడం హర్షణీయం



రేపల్లే, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభు త్వం రాష్ట్రా న్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందని నల్లూరి పాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ అన్నారు.రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు కేటాయింపు పట్ల శివరామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రేపల్లెలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో అభివృద్ధిలో వెనకడు గులో ఉన్న ఏపీని మరింత అభివృద్ధి చేసేందుకు ఐదు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో సహకరిస్తామని చెప్ప డం హర్షిం చదగ్గ విషయం అన్నా రు. నవ్యాం ధ్ర రాజధాని అమరా వతి పునర్ని ర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మా ణం, రాష్ట్రానికి పరిశ్రమలు ఏర్పా టుకు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిం చరన్నారు. ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం, పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించటం గొప్ప విషయం అన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు, ఏపీలోని వెనుకబ డిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు,ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుం దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరపున ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.